

నేటి దినపత్రిక

# సూర్య

శుక్రవారం
29 డిసెంబరు
2023
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# ఒంగోలు నుంచే బాలినేని పోటీ

**సీఎంను కలసిన ఎమ్మెల్యే బాలినేని**

**ఇళ్ల పట్టాలకు జనవరిలో నిధులు సిఎంతో ప్రారంభం**

**కొలిక్కిరాని ఒంగోలు పార్లమెంట్ స్థానం.. నేడు మరోసారి సమావేశం**

**పశ్చిమాన శిద్దా రాఘవరావును ఆలోచన చేస్తున్న అధిష్టానం**

**కనిగిరి, గిద్దలూరు, మార్కాపురంపై నేడు నిర్ణయం**

**దాదాపు కొలిక్కి వచ్చిన ప్రకాశం అభ్యర్థుల జాబితా**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు నుంచే తాను పోటీ చేయనున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చెబుతున్నారు. గత రెండు రోజుల నుంచి ప్రకాశం జిల్లాలోని నియోజక వర్గాలలో వైకాపా స్థితిగతులపై రీజనల్ కోఆర్డినేటర్ విజయ సాయిరెడ్డి, బాలినేని శ్రీనివాస రెడ్డిలు నియోజకవర్గాల వారీగా సమీక్ష చేశారు. ఈ క్రమంలో సంతనూతలపాడు, కొండపి, దర్శి నియోజకవర్గాలపై సమీక్షను పూర్తి చేశారు. గురువారం ఒంగోలు నియోజవకర్గంపై విజయ సాయిరెడ్డి, ఐప్యాక్ రుషితో సమావేశం అనంతరం బాలినేని శ్రీనివాసులరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఒంగోలు ఇళ్లస్థలాల గురించి చర్చించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించిన నగదును జనవరి 4, 5 తేదీలలో



ప్రభుత్వం జమ చేయనుంది. అనంతరం జనవరి చివరి వారంలో ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దీంతో పాటు ప్రకాశం జిల్లాలో సీట్ల సర్దుబాబు విషయంలో వైకాపా అధిష్టానం శుక్రవారం మరోసారి సమావేశం కానుంది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఒంగోలు పార్లమెంట్ స్థానం విషయంతో పాటు కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం అభ్యర్థుల విషయంలో చర్చించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ ఎవరు చేయాలి.. అందుకు కావాల్సిన ఏర్పాట్లు, పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో ఎవరు బరిలో ఉంటారనే దానిపై లోతుగా చర్చించనున్నారు. ఇప్పటికే ఒంగోలు పార్లమెంట్ విషయంలో పలు మార్లు చర్చించినప్పటికీ కొన్ని విషయాల్లో స్పష్టత రాకపోవడంతో శుక్రవారం మరో మారు చర్చించనున్నారు. ఇదే సమయలో ఐప్యాక్ సర్వే ప్రకారం కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం నాయకులు భవితవ్యం తేలనుంది. ఇప్పటికే కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌రావు పై స్థానిక నేతలు అనేక మార్లు అధిష్టానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో

మిగతా 3లో




# గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గిరిజనులకు (చెంచులు) ఇళ్లు, వారి నివాస ప్రాంతాలలో అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి జనవరి 10వ తేదీలోపు సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. దీనికి సంబంధించిన అధికారులతో గురువారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గిరిజనులకు మూడేళ్లలో రూ.24 వేల కోట్లతో ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందున మన జిల్లాలో ఈ విధమైన ప్రయోజనం ప్రధానంగా చెంచులకు కల్పించాల్సిన అవసరం ఉందన్నా రు. కాగా ఈ దిశగా ఇళ్లు పొందేందుకు 2515 చెంచు కుటుంబాలను అర్హత కలిగినవిగా గుర్తించామని ఐ.టి.డి.ఏ అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఈ కోణంలో హౌసింగ్ సర్వే నిర్వహించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన నివాస ప్రాంతాలలో రోడ్లు, తాగునీరు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యుత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికి, టెలికామ్ సేవలు అందించడానికి అవసరమైన సర్వేను జనవరి 10 లోపు సంబంధిత శాఖలు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక అవసరాలను బట్టి కేంద్ర ప్రభుత్వం జనవరి 25న వాటిని మంజూరు చేస్తుందని, ఈ దృష్ట్యా జనవరి 15 నాటికి జిల్లాలోని పరిస్థితిని తెలియజేస్తూ కేంద్రానికి నివేదిక పంపించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను కూడా నిర్థిష్ట గడువులోగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని హౌసింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పి.డి. పేరయ్య, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఆర్ డబ్ల్యు ఎస్. ఎస్.ఈ. మర్ధన్ అలీ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, డి.ఆర్.డి.ఏ పి.డి. రవికుమార్, ఐ.టి.డి.ఏ., పబ్లిక్ హెల్త్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## హిమాలయ శిఖరాలపై కందుకూరు తెదేపా జెండా

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం నుంచి ఇంటూరి నాగేశ్వరరావు అఖండ మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ హిమాలయ శిఖరంపై యువకులు జెండా ఎగురవేశారు. వలేటివారిపాలెం మండలం జెడ్.ఉప్పలపాడు గ్రామానికి చెందిన సోమినేని నరేష్, సోమినేని మనోహర్, కోటపాటి శ్రీకాంత్‌లు తెలుగుదేశం జెండాను ఎగురవేశారు. ఇంటూరి నాగేశ్వరరావు రాజకీయాల్లో హిమాలయాల అంత ఎత్తుకు ఎదగాలని నియోజవర్గ యువత ఆయన వెంటే నడుస్తోందని వారు తెలిపారు. నాగేశ్వరరావు విజయాన్ని మళ్ళీ ఇదే హిమాలయాలపై జరుపుకుంటామని తెలియజేశారు.

## తెదేపాతోనే మన భవిష్యత్తుకు గ్యారెంటీ: జనం కోసం జనార్ధన్‌లో దామచర్ల



12 లో...

## అబద్ధపు వాగ్ధానాలతో అధికారం చేపట్టిన ఘనుడు జగన్‌రెడ్డి: ఎమ్మెల్యే అనగాని



7 లో...



12 లో...

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**జనవరి నుంచి రూ.3 వేలు పెన్షన్ అందివ్వాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్ కలెక్టర్లకు ఆదేశాలు**

## ఆరోగ్యానికి క్రీడలు చాలా అవసరం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరం అని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు రామాయణం రత్తయ్య అన్నారు గురువారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు కారుమూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్రీడల పట్ల మక్కువ తక్కువ అవుతున్న సమయంలో జగనన్న కార్యక్రమం ద్వారా క్రీడాకారులు ప్రోత్సహించడం చాలా గర్వించదగిన విషయం అన్నారు గ్రామీణ ప్రాంతాలలో కనుమరుగవుతున్న క్రీడలను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి క్రీడాకారుల లో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీయడానికి ఇది సరైన సమయం అని క్రీడాకారుల ఆనందానికి అవధులు లేవని రత్తయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడి రమాదేవి,పంచాయితీ కార్యదర్శి విజయవర్ధని,నాయకులు లక్ష్మయ్య,కన్నయ్య,డొక్కా శ్రీను,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం తీసివేయాలి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జిల్లా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు చేస్తున్న దివ్యంగుల అన్నదమ్ములకు అక్క చెల్లెలు పెద్ద వారందరు కూడా రాంప్ మార్గం ఏర్పాటు చేయాలని, దివ్యాంగులకు బయోమెట్రిక్ విధానం ఇబ్బందిగా ఉంది కావున తీసివేయాలని కనీస సౌకర్యాలు దివ్యాంగులు ఉద్యోగస్తులకు కల్పించాలని మా యొక్క జనసేన పార్టీ నుంచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కంది. వెంకట రెడ్డి,గంటా. నాగ మల్లేశ్వరరావు,దేవి రెడ్డి. శ్రీనివాసరావు,సుంకర. శ్రీనివాసరావు, వీర్రాజు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ శాఖ కార్యదర్శుల వర్క్ షాప్ నిర్వహించిన సిపిఐ పార్టీ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: సిపిఐ బాపట్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శాఖ కార్యదర్శుల వర్క్ షాప్, సిపిఐ బాపట్ల జిల్లా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం ర్యాలీ కి సంబంధించిన దృశ్యామాలిక. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఓబులేసు, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఐ జిల్లా నాయకులు జేల్ది భాగ్య శ్రీధర్,బత్తుల.శామ్యూల్ ,కేఎల్డి ప్రసాద్, బావిరెడ్డి ప్రభాకర్, కన్నెగంటి రమేష్, అద్దంకి నాగేశ్వరరావు, చిరుమల ప్రకాష్ బాబు, తుమ్మల పూర్ణ చంద్రశేఖర్, రత్నకుమారి, షేక్.శంషావునుబి, ముత్తిరెడ్డి శ్రీనివాస్, షేక్ కరిముల్లా, శరణం హరిబాబు, షేక్ కాలేషా కి ఖాదర్బాషా,గర్నపూడి ప్రసాద్,పాదిలి శ్రీమన్నారాయణ, గెల్లా వెంకటప్పయ్య, కోలా వీరాంజనేయులు, షేక్ సుభాని, పడమటి బిక్షాలు,నాగలక్ష్మి, పాల్గొన్నారు.

## సోడాయపాలెం ఎస్.ఐ. గా రాజాక్ బాధ్యతలు స్వీకరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ సోడాయపాలెం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా గురువారం అబ్దుల్ రజాక్ బాధ్యతలు స్వీకరించారు.

# ప్రభుత్వ పథకాల పై అవగాహన, ప్రచారం చెయ్యండి: సీఎం





బాపట్ల,మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ పింఛన్ కానుక నగదు పంపిణీ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి పొరపాట్లు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీక్షణ సమావేశం ద్వారా ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాలపై సచివాలయాల స్థాయిలో విస్తృత అవగాహన, ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. ఆయా పథకాల పంపిణీ కార్యక్రమాలు ఉత్సవ వాతావరణంలో పండుగలా నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో జరిగే కార్యక్రమానికి మంత్రులు, శాసనసభ్యులు తప్పని సరిగా హాజరయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి, రేపల్లె ఇంచార్జి డాక్టర్ ఈవూరు గణేష్, వేమూరు ఇంచార్జి డాక్టర్ వరికూటి అశోక్ బాబు, అద్దంకి ఇంచార్జి హనిమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తిరుమల-తిరుపతి దేవస్థానం, తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టు వారి సౌజన్యంతో, మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి 24వ వార్షికోత్సవం ను పురస్కరించుకుని పద్మావతి శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా గురువారం జరిగింది.స్వామి వారి కళ్యాణం లో తూనుగుంట్ల రామకృష్ణ-ఇందిరా కుమారి,బూర్లె వెంకట సుబ్రహ్మణ్యం-ధనలక్ష్మి, మాలేపాటి వెంకట సాయినాథ్-వీర గాయత్రీ దేవి దంపతులు పాల్గొని స్వామి వారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కళ్యాణమును ఆగమ వర్యులు దివి నాగ శేషు బాబు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి ఆర్గనైజర్లు తూనుగుంట్ల చాముండేశ్వరి,కోట సంధ్యారాణి, భజన మండలి సభ్యులు నిర్వహించారు.దేవస్థానం కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక మండలి సభ్యురాలు బూర్లె అరుణ కుమారి లు పర్యవేక్షిం చారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను సేకరించి స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులయ్యారు.

## క్రీడాకారులకు మంచి అవకాశం కల్పించిన జగనన్న



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం కలిగిన ఎందరో క్రీడాకారులు తగిన గుర్తింపు లేకనిరుత్సాహస్థితిలో ఉన్న క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఒక వేదిక గా ఉంటుందని పెటేరు వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్ అన్నారు.గురువారం పంచాయతీ కార్యాలయావరణంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎందరో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను ఘన పరిచి సరైన గుర్తింపు లేక గ్రామాలకే పరిమితం అయ్యారని ఇలాంటి వారికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందన్నారు మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి ఇది సరైన వేదికని ప్రతి క్రీడాకారుడు తనలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసుకోవాలని తద్వారా క్రీడలలో రాణించవచ్చని ఆయన తెలిపారు. గ్రామాలలో ఆడిన ఆటలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో ఎంపిక చేసి వారి చేత ఆటలు ఆడిస్తారని ఈ విషయాన్ని ప్రతి క్రీడాకారుడు గుర్తుంచు కోవాలని సూచించారు. ప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్న ముఖ్య మంత్రి జగనన్న కు అండగా ఉండి రానున్న ఎన్నిక లలో అందరం కలిసికట్టుగా అభ్యర్థి విజయం కోసం కృషి చేయా లని కిరణ్ కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిష త్ అభివృద్ధి అధికారిణ్ణి శివ పార్వతి,ఈవోపీఆర్డి మల్లికార్జున రావు ,రేపల్లె మండలం ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మీ ప్రభాకర్,ఉప సర్పంచ్ గుద్దంటి ప్రతాప్ ,పంచాయితీ కార్యదర్శి దాసరి పుష్పకుమారి, సెక్రెటరీ యార్లగడ్డ దశరథ రామయ్య,సచివాలయం సిబ్బంది,వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## మైనార్టీలను నట్టేట ముంచాడు జగన్ :పఠాన్ రాజేష్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ ఆధ్వర్యంలో గురువారం బాపట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మౌజన్,ఇమామ్, కాజీ,లకు నెలకు దాదాపు 12 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశానని తెలిపారు. అదేవిధంగా నాలుగువేల కోట్ల బడ్జెట్ ను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదా యకం అని ఆయన పేర్కొన్నారు. పక్క రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీలను ఎంతో గౌరవిస్తూ మైనారిటీలను అందరితో సరి సమానంగా చూస్తూ ఉంటే మన ఆంధ్రప్రదేశ్లో జగన్ ప్రభుత్వంలో మైనారిటీలను నిట్ట నిలువ ముంచారని ఆయన మండిపడ్డారు. ఎందుకంటే గత ప్రభుత్వంలో ముస్లిం సోదర సోదరీమణులకు షాదీ తోఫా కింద 50 వేల రూపాయలు ఇస్తుంటే ముస్లింలకు షాదీ తోఫా కింద లక్ష రూపాయలు ఇస్తానని పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి హామీలు ఇచ్చి లక్ష రూపాయలు ఇవ్వకపోగా ఆ 50 వేలను కూడా ఇవ్వకపోవడం ఎంతో సోచనీయమని ఆయన తెలియజేశారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ ని,రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోయబోతున్నామని పఠాన్ రాజేష్ తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో తాజ్ హుద్దీన్, నజీర్ హుసేన్, ఆమన్ ఉల్లా బేగ్, ముజీబుర్ రెహమాన్, జిలాని, బుజ్జి, కర్రిముల్లా, నక్కల రాంబాబు పాల్గొన్నారు.

### స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్
## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మార్టూరు, మేజర్‌న్యూస్: స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ గుంటూరు,కృష్ణా ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి అవిష్కరించారు. అనంతరం ఉపాధ్యా యుల పెండింగ్ బకాయిలు, జెడ్‌పిపి ఎఫ్, అఫ్షిలిక్ లోన్స్,సరెండర్ లీవ్ నగదు వెంటనే విడుదల అయ్యేలా చూడాలని ఎమ్మెల్సీనీ కోరారు. మరి కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని ఆమె దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నరోత్తమ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల సుబ్బారావు, బాపట్ల జిల్లా అధ్యక్షుడు పిచ్చయ్య, రాష్ట్ర కార్యదర్శి హరినాథ్, పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల భోజనాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తాడికొండ సురేష్ యాదవ్ ఆదేశాలు మేరకు హాస్టల్ పర్యవేక్షణ చేయడం జరిగినది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి భుజించడం వివరాలు తెలుసు కోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి బడ కురవ పాండు యాదవ్ సందర్శించడం జరిగినది.

## నేడు రాష్ట్ర చేనేత నాయకుల సమావేశం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం మంగళగిరి లో రాష్ట్ర చేనేత నాయకులు సమావేశం శుక్రవారం జరుగుతుందని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పులిమిడోల శివకుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంట లకు జరిగే సమావేశం నకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చన్నా యుడు, బి.సి.పెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర,శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధ,మరియు ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నారన్నారు.కావున పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర కమిటి సభ్యులు ,మరియు పార్లమెంట్ కన్వీనర్లు తప్పకుండా హాజరవ్వాలని రాష్ట్ర పార్టీ అర్జెంట్ మెసేజ్ తెలియపరచడమైనదన్నారు.దయచేసి సభ్యులు అందరూ ఇది గమనించి ఈ సమావేశంనకు శుక్రవారం ఉదయం తప్పక హాజరుకాగరని కోరుచున్నామని శివకుమార్ తెలిపారు.






# దళిత ద్రోహి జగన్ రెడ్డి

## వైసీపీ మునిగిపోయే నౌక
## టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఎస్సి సోదరులకు చేసిందేమి లేదని దళిత ద్రోహి జగన్ రెడ్డి అని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, ఓబులాపురం గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ జనసేన మినీ మ్యానిఫెస్టోలోని అంశాల ను ప్రజలకు, మహిళలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దళితులపై దాడులు చేయటమే పనిగా పెట్టుకున్నారని, తెలుగుదేశం హయాంలో ఎస్సి సోదరుల కోసం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న జగన్ పని అయిపో యిందని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మునిగిపోయే నౌక అని, రాబోయే రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వటం ఖాయమని, అన్నీ వర్గాల ప్రజల మద్దతుతో టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావటం తథ్యమన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, ఓబులాపురం స్థానిక నాయకులు తాటగిరి ప్రభాకర్, తాటగిరి శ్రావణ్ కుమార్, దొడ్డి అంకయ్య, సుధీర్, వేమిరెడ్డి భూమిరెడ్డి, తోట్టెంపూడి రాజశేఖర్, అల్లూరి విక్టర్, పల్లా సుధాకర్ రెడ్డి, శ్రీనివాస నాయక్, స్వర్ణ రాజశేఖర్, మోజస్, కొంగలవీడు కర్నాటి రామసుబ్బారెడ్డి, రాష్ట్రబీసీ నాయకులు బైలడుగు బాలయ్య యాదవ్, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వ రయ్య, కడియం శేషగిరి, మాజీ సర్పంచులు వలపపూరి ప్రసాద్, చెన్నబోయిన రామకృష్ణ, బీసీ నాయకులు పాముల వెంకట రమణ యాదవ్, కుసుమాల మహానంది యాదవ్, నంది శ్రీను, బి.గోపాలకృష్ణ, కంచర్ల కిరణ్, టీడీపీ కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జనవరి 22న ఫైనల్ ఓటర్ల జాబితా ప్రచురణ: జిల్లా కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బల్క్‌గా వచ్చిన దర ఖాస్తులు వాస్తవ విరుద్ధమైనవిగా తేలితే సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం ఆయన ప్రకాశంభనంలో వారాంతపు సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 217 మంది 3086 దరఖాస్తులను సమర్పించారని, వీటిపైన ఈ.ఆర్.ఓ.లతో విచారణ జరిపించి రెండు రోజుల్లో నివేదిక తెప్పించు కుంటామ న్నారు. దురుద్దేశపూర్వకంగా ఈ దరఖాస్తులను సమ ర్పించినట్లు తేలితే సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ తెలి పారు. ఈ నెల 9వ తేదీ వరకు వచ్చిన దరఖా స్తులలో మన జిల్లాలో కేవలం 982 మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, సాంకేతిక సమస్యల వల్ల వీటి పరి ష్కారంలో జాప్యం జరిగిందన్నారు. ఈ విష యంలో ఎన్నికల కమిషన్ నుంచి స్పష్టత కోరినట్లు చెప్పారు. ఫైనల్ జాబితాను జనవరి 22న పబ్లిష్ చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతి కుమార్ (వై.ఎస్.ఆర్.సి.పి), స్వరూప్ (టి.డి.పి.), రసూల్ (కాంగ్రెస్), గుర్రం సత్యనారాయణ, బి. రాజశేఖర్ (బి.జె.పి), రఘురామ్ (సి.పి.ఎం), ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం అవసరమైన మౌలిక వసతులు, మానవ వనరుల నిర్వహణపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కోర్ టీమ్ సభ్యులతో గురువారం ఆయన ఛాంబర్లో ప్రత్యేకంగా సమీక్షించారు. ఎన్నికల అబ్జర్వర్స్ కోసం జిల్లాలోని పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ గెస్ట్ హౌస్లకు అవసరమైన మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ అనంతరం ఈ.వి.ఎం.లు ఒంగోలుకు చేర్చడానికంటే ముందుగానే మొత్తం సమీకరించుకునేలా రెండు మూడు నియోజకవర్గాలకు ఒకటి చొప్పున మధ్యంతర స్ట్రాంగ్ రూములను గుర్తించాలని చెప్పారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందిని త్వరగా గుర్తించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన విధులపై వీరికి ప్రతి వారం అవగాహనా కార్యక్రమం నిర్వహించేలా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని డి.ఆర్.ఓను ఆదేశించారు. ఈ.ఆర్.ఓ. స్థాయిలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్ను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. 80 ఏళ్లు పైబడిన దివ్యాంగులు తమ ఇంటి వద్దే ఓటు హక్కును వినియోగించు కునే వెసులుబాటును ఎన్నికల సంఘం ఈ సారి కల్పించినందున ఈ క్రమంలో లాజిస్టిక్స్, శాంతి భద్రతలు, సాయుధ బలగాల వినియోగం, ఓటర్లు ఉంటున్న స్థలం, రూట్ మ్యాప్, తదితర అంశాలపై అవగాహన కోసం వారితో ఓటు వేయించడంపై మాక్రోల్ నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓ.లు విశ్వేశ్వరరావు, జాన్ ఇర్విన్, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఆర్ అండ్ బి. ఎస్.ఈ. దేవానందం, డి.ఐ.పి.ఆర్.ఓ. గ్రేస్ లినోర, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఒంగోలు నుంచే బాలినేని పోటీ

**మొదటి పేజీ తరువాయి** ఆ స్థానం మార్పు తప్పదనే సంకేతాలు ఉన్నాయి. అయితే ఈస్థానంలో పోటీ కోసం కాపు, రెడ్డి, యాదవ సామాజిక వర్గాల నాయకుల కోసం చర్చ జరిపేందుకు అధిష్టానం సిద్దమైంది. మరో వైపు గిద్దలూరు నుంచి తాను పోటీ చేయనని సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఇప్పటికే ప్రకటించిన తరుణంలో అక్కడ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని పోటీకి దించేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో మార్కాపురంలో సిట్టింగ్ ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి, జంకె వెంకటరెడ్డి మధ్య ఎవరికి అవకాశం లభించనుందో వేచి చూడాలి. శు క్రవారం జరిగే సమీక్షతో ప్రకాశం జిల్లాలో దాదాపు అభ్యర్థులు కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

**త్వరలో మెగా డీఎస్సీ..**

ఉభయ సభలనుద్దేశించి ప్రసగించిన గవర్నర్ తమిళిసై తెలంగాణలో తొలి ఏడాది లోనే 2 లక్షల ఉద్యో గాలు భర్తీ చేస్తామని 6 నెలల్లో మెగా డీఎస్సీ ప్రకటి స్తామని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన మొదదలైందని వెల్లడిం చారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ఉద్యోగ నియామ కాలను ఎంతో ప్రతి ష్టాత్మ కంగా తీసుకుంది. ఈ క్రమంలోనే మెగా డీఎస్సీ వేసేలా అడుగు లేస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టో లో కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల తేదీని కూడా పొందుపరిచింది. ఈ నోటిఫికేషన్ కోసం డీఎస్సీ అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. తెలంగాణ రాష్ట్రంలో వీలైనంత త్వరగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వీలైనంత త్వరగా అమలు అయ్యేలా కృషి చేస్తానని ప్రొ. కోదండరాం పేర్కొనటం నిరుద్యోగుల్లోహర్షం వ్యక్తమౌతోంది.

**తెలంగాణలో 20,740 టీచర్ ఉద్యోగాలు :**

తెలంగాణ రాష్ట్రంలో 20,740 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు విద్యాశాఖ అధికా రులు లెక్కగట్టారు. 2022లో ప్రభుత్వం 13 వేల ఖాళీలు భర్తీ చేస్తామని తెలిపింది. ఈ మేరకు 2023లో 5,089 పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహణకు సిద్ధమైంది. ఈ క్రమంలో ప్రస్తుతం విద్యాశాఖ ఏయే విభాగాల్లో ఎన్ని ఖాళీలున్నా యనే అంశాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందించిన నివేదికలో పేర్కొంది.

స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు కూడా ఎస్‌జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా 70శాతం భర్తీ చేయాల్సి ఉంటుందని.. మిగిలిన 30 శాతం ప్రత్యక్ష నియామకం చేపట్టడం ద్వారా భర్తీ చేయాలనే విషయాన్ని సూచించింది. జిల్లా విద్యాశాఖ అధికారులు కేవలం ఐదు జిల్లాలకే ఉన్నారని.. మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు 467 ఖాళీగా ఉన్నాయని తెలిపింది. వీటిల్లో ఎన్ని భర్తీ చేస్తారనేది కొత్త ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఉంటుంది.

**టీఎస్పీయస్సీ గ్రూప్-2 రీషెడ్యూలు**

తెలంగాణ గ్రూప్-2 పరీక్షలను ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ తొలుత భావిం చింది. సన్నద్ధతకు సమయం కావాలంటూ నిరుద్యోగుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు నవంబరు 2, 3తేదీల్లో పరీక్ష నిర్వహించాలని కమిషన్ రీషెడ్యూల్ చేసింది. అయితే నవంబరు 3 నుంచి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ చేపట్టడంతో 2024 జనవరి 6,7 తేదీల్లో పరీక్షలు జరపాలని రీషెడ్యూల్ చేశారు. అయితే తాజాగా టీఎస్పీ యస్సీ బోర్డును ప్రక్షాలన చేసిన సర్కార్ కొత్త బోర్డుఏర్పాటు తరువాతే పరీక్షలు నిర్వహిం చాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలో జనవరిలో జరిగే గ్రూప్ 2 పరీక్ష మరోమారు రీషెడ్యూలు చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు టీఎస్పీఎస్సీ పరీక్షలన్నీ రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ ప్రకారం రిక్రూట్‌మెంట్ చేసే అవకాశం ఉంది. త్వరలో కొత్త పరీక్ష తేదీలు ప్రకటించే అవకాశం ఉంది. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3లను మళ్లీ నిర్వహించే అవకాశం ఉంది.

**పోలీస్ నియామక పక్రియను వెంటనే చేపట్టాలి**

పోలీస్ నియామకపక్రియను వెంటనే చేప ట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోలీస్, వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలపై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో 'ఉద్యోగ నియామకాలను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియామ కాల ప్రక్రియలో ఉన్న లోటు పాట్లు, వాటిని అధిగమించే అంశాలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ఉద్యోగ నియామకాలపై కూడా నివేదిక ఇవ్వాలని, సాధ్యమైనంత త్వరగా పోలీస్ ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు.

**పోలీసు, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు**

విధి నిర్వహణలో తీవ్ర పని ఒత్తిడి, ఎక్కువ సమయం విధులు నిర్వహించే పోలీస్, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ చూపే అంశంపై సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. పోలీస్ ఉన్నతాధికా రుల నుండి కానిస్టేబుల్ వరకు, ఆర్టీసీలో ఉన్నతాధికారుల నుండి కండక్టర్, క్రింది స్థాయి ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కోరుకొండ సైనిక్ స్కూల్ మాదిరిగా ఈ పాఠశాలు ఉండాలన్నారు. ఉత్తర, దక్షణ తెలంగాణాలో ఈ పాఠశాలలు ఏర్పాటు చేసేందుకై తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

**హెూమ్ గార్డుల నియామకాలు**

పోలీస్ శాఖలో గత ఏడెనిమిదేళ్ళుగా హెూమ్ గార్డుల నియామకాలు లేవని, పోలీస్ శాఖలో మరింత సమర్థవంతంగా సేవలు ఉపయోగించుకునేందుకై వెంటనే హెూమ్ గార్డుల నియామకాలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి డీజీపీని ఆదేశించారు. హెూమ్ గార్డుల ఆరోగ్యం, ఆర్థిక, వైద్య అవసరాలు తీరేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీక రణకు హెూమ్ గార్డుల సేవలను మరింత విస్తృతస్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు.

**పబ్లిక్ నోటీసు**

ఇందు మూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజే-యునది, ఏమనగా, నా క్లయింట్ అయిన **Piramal Capital Housing Finance Limited, Kurnool** అను వారు, దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని తనఖా ఉంచుకొని జానా సామ్యూల్ రాజీవ్ కుమార్ అను వారికి సదరు ప్లాట్ లో ఇల్లు కట్టు కొనుటకు లోను మంజూరు చేయుచున్నారు. అయితే సదరు స్థిరాస్తిని యొ-క్క లింకు దస్తావేజులో తన పెదనాన్న అయినటువంటి జానా మార్టిన్ నుండి సెటిల్మెంట్ ద్వారా సంక్రమించిన ఆస్తి (doc No.Bk3-1/2016), 3 సెంట్లు, మరియు తన తండ్రి అయిన జానా ప్రతాప్ ద్వారా సంక్రమించిన, 145.2 చ॥గ॥ లేక సుమారు 0.03 సెంట్లు, (doc No.7525l2022) స్థలము లో అనగా మొత్తము 6 సెంట్లు భూమి నందు, సర్వే నెంబర్ లో 328/1 విస్తీర్ణం 290.4 sq.yards. పై రెండు స్థిరాస్తుల కూడా 1953/1974 లింక్ డాక్యుమెంట్ ద్వారా సంక్రమించినది. ఈ స్థలం నందు ఇల్లు కట్టు కొనుటకు బ్యాంకులోను తీసుకొనుటకు, సదరు స్థిరాస్తిపై ఎవరికైనా ఏ విధమైన ఆక్షేపణలు ఉన్న యెడల అట్టి వాటిని నేటి నుండి ఏడు (7) దినములలో గా నా క్లయింట్ అయినా బ్యాంకు వారికీ గాని (లేదా) దిగువ తెలిపిన అడ్రస్ లో గాని తెలియపరచగలరు. లేని యెడల సదరు స్థిరాస్తి పై ఎవరికి ఏ విధమైన ఆక్షేపణలు లేవని భావించి, నా క్లయింట్‌కు వారు లోన్ ప్రాసెస్ చేసుకోనగల రు.షెడ్యూలు: 1. ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, గిద్దలూరు సర్వే నెంబర్ 328-1 & 576 చ॥గ॥ భూమి (డాక్యుమెంట్ నెంబర్ Bk3-1/2016). హద్దులు: దక్షిణం : దగ్గస్ హాస్టల్ బిల్డింగ్, పడమర : రాకపోకల ఉత్తర దక్షి-ణముగా ఉన్న రోడ్డు, ఉత్తరం : రాకపోకల తూర్పు పరంగా ఉన్న రోడ్డు, తూర్పు : ప్రసన్నకుమార్, ఖారా కిరణ్ మరియు హెప్సిబా రంజిత్ కుమార్ ల పడిపోయిన మహిడి మిద్దె. 2. సర్వే నెంబర్ 328-1, సుమారు 145.2 చ॥గ॥ (లేదా) 0.0 తూర్పు: ప్రసన్న కుమార్, ఖారా & హెప్సిబా రంజిత్ కుమార్ ల పడిపోయిన మహిడి మిద్దె. పడమర: రాకపోకల ఉత్తర దక్షిణంగా ఉన్న రోడ్డు, ఉత్తరము :రాకపోకల తూర్పు పడమరగా ఉన్న రోడ్డు, దక్షిణం : దగ్గస్ హాస్టల్ బిల్డింగ్.

**పి.ఎస్. శేష సాయన రెడ్డి,** బి.ఎ., బి.ఎల్.,
నోటరి అడ్వకేట్, గణేష్ నగర్, హెడ్ పోస్టాఫీస్ దగ్గర, గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఎపి. సెల్ : 9866003534
స్థలం : గిద్దలూరు, తేది: 28-12-2023

# ఉపాధి హామీ పనుల్లో ఎస్సీ, ఎస్టీ లకు 50% తగ్గకుండా ప్రాధాన్యత ఇవ్వండి

## జిల్లా కలెక్టర్ ఆదేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పనులను అనుబంధ శాఖల ద్వారా విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలుపై సమన్వయ కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా కూలీలందరికీ జీవనోపాధి కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అదే క్రమంలో సహజ వనరులు సంరక్షించుకునేలా అభివృద్ధి కార్యక్రమాల వైపు దృష్టి సారించాలన్నారు.19 మండలాల్లో ఒక ఎకరా విస్తీర్ణంలోని చెరువులన్నింటినీ అమృత్ సరోవర్ కింద అభివృద్ధి చేయాలన్నారు. అర ఏకరా విస్తీర్ణంలోని చెరువులను మినీ అమృత్ సరోవర్ కిందకు మార్చాలన్నారు. మండలానికి 500ఇంకుడు గుంతల చొప్పున 19 మండలాలలో ఇంకుడు గుంతలు తీయించాలన్నారు. ఇందు కోసం రైతులను గుర్తించాలన్నారు. మండలానికి కనీసం 200 ఎకరాలు చొప్పున ఉద్యాన పంటలు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 50% ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. పట్టు సాగు అభివృద్ధి కోసం మల్బరీ తోటలను పెంచాలన్నారు. సాగునీటి కాలువల వెంట మొక్కలు నాటే కార్యక్రమానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అటవీ సంపద వృద్ధి కోసం మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాడి గేదెల ద్వారా గ్రామీణ ప్రాంత వాసులకు ఆదాయం పెరగడానికి ఉపాధి పనుల ద్వారా షెడ్ల నిర్మాణం చేపట్టాలనన్నారు. ఇందులో 50 శాతం లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలతో ఉపాధి పనులు సమన్వయంతో చేపట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ బి అర్జున్ రావు, జల వనరులశాఖ అధికారి మురళీకృష్ణ, వ్యవసాయశాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హనుమంతరావు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌యం జెఎసి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల (జె.ఏ.సి) తరపున నూతన సంవత్సర కేలండర్, జె.ఏ.సి డైరీలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీరు అందరు డిపార్టుమెంట్‌లో ఎప్పటి లాగే సహకరించాలని తెలియచేస్తూ మీరు కూడా తొందరలో రెగ్యులర్ కావాలని మనసుపూర్తిగా కోరుకుంటున్నానని తెలియపరిచారు. జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ యన్.హెచ్.యమ్. జె.ఏ.సి. చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఆరోగ్యశాఖాధికారిణికి ధన్యవాదములు తెలియపరచి ఎల్లపుడు మీ సహాయ సహకారాలు ఎల్లపుడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రములో జె.ఏ.సి ప్రధాన కార్యదర్శి సైకాలజిస్ట్ ఏడుకొండలు, జిల్లాలోని జె.ఏ.సి కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విఆర్‌ఎలకు తెలంగాణ తరహాలో పే స్కేలు ఇవ్వాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలులో కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. వీఆర్‌ఏలకు తెలంగాణ తరహాలో పే స్కేలు ఇవ్వాలని ఈ నిరసన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వీఆర్‌ఏలు అట్టడుగు స్థాయిలో గ్రామస్థాయిలో వెట్టి చాకిరి చేస్తున్నారు. ఇలాంటి క్రమంలో ముఖ్యమంత్రి గారు వీఆర్‌ఏలకు కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. ఒకటి తెలంగాణ తరహాలో పేస్కేలు అమలు చేస్తానని, నామినీలకు విఆర్‌ఏగా గుర్తింపు చెప్పడం జరిగింది. టిఏ 500 పెంచుతూ హామీ ఇవ్వడం జరిగింది రికవరీ చేసిన టిఏని వెంటనే ఇస్తామని అధికారులు తెలిపారు ఇంటర్మీడియట్ ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేయటం జరిగింది అనంతరం డిఆర్‌ఓకి అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు గంటెనపల్లి శ్రీనివాసులు సంఘ నాయకులు టి.రాజీవ్ రెడ్డి, ఎస్.అల్లూరయ్య, ఎస్కె చాంద్ బాషా, జి.క్రాంతి, దీపక్, కె.ఫణి కుమార్, జి.నరసింహులు, కే.నాగమణి, డి.కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో విశ్వాసంతో పనిచేయండి



పామూరు, మేజర్‌న్యూస్: భవిష్యత్తు మనదే అని బెంగుళూరులోని తెదేపా ఫోరం కనిగిరి నియోజకవర్గ సభ్యులకు చంద్రబాబు నాయుడు సూచించారు. గురువారం బెంగుళూరులో తెదేపా ఫోరం సభ్యులు నిర్వహించిన సమావేశానికి చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని తెదేపా మద్దతుదారులు సుమారు నాలుగువేల మందికిపైగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరిని తమతమ ప్రాంతానికి వచ్చి ఎన్నికల్లో పాల్గొనేలా చైతన్యం తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యేగా ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని తెలిపినట్లు తెదేపా ఫోరం సభ్యులు తెలిపారు. చంద్రబాబు నాయుడిని కలిసిన వారిలో గుంటుపల్లి నాగేశ్వరరావు, మేడసాని రమణయ్య, డి.శివ, ప్రవీణ్, శ్రీనివాసులు, హరికృష్ణ మురళి, మాధవ, వెంకటరత్నం, వేణుగోపాల్, సుభాష్ శ్రీను, తిరుపాలు, మధు, శేఖర్, నర్సింహులు, వెంకటేశ్వ ర్లు, మనోహర్, శ్రీను, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుదాసు మృతి పార్టీకి తీరని లోటు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రముఖ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోకల ఏసుదాసు మృతి పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.భట్టిప్రోలు శివారు అద్దేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఏసుదాసు సంస్మరణ సందర్భంగా గురువారం ఏసుదాసు కుటుంబ సభ్యులను ఆనందబాబు పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుదాసు మరణంతో పార్టీ కుటుంబ సభ్యున్ని కోల్పోయి నట్టు పేర్కొన్నారు.టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి అనేక ఉద్యమాలలో పాల్గొని పలు ఎన్నికలలో పాల్గొని పార్టీకి కృషి చేసిన వ్యక్తి అని ఆనందబాబు కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన ఏసుదాసు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు.అనంతరం గ్రామంలోనే అనారోగ్యానికి గురై వైద్య సేవలు పొందుతున్న టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు కూరపాటి రమాదేవి నివాసానికి వెళ్లి ఆయన పమర్శించారు.మెరుగైన వైద్యం పొందాలని ఆయన ఆమెకు సూచించారు. ఆనందబాబు వెంట మండల మాజీ వైస్ ఎంపీపీ లు యడ్ల జయశీలరావు,కనపర్తి సుంద రరావు, కంభం సుధీర్,బడుగు సాంబశివుడు,కనపర్తి రమేష్, పప్పల ఇర్మియ,బడుగు నాగరాజు,పికె నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చీకటి చట్టాలు చేయడంలో జగన్ రెడ్డి దిట్ట



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చీకటి చట్టాలను తెచ్చి ప్రజలను జగన్ రెడ్డి ఇబ్బందులు గురిచేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. రేపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం ను ఎమ్మెల్యే,జనసేన నాయకులు సందర్శించి న్యాయవాదులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ ప్రస్తుత అధికార ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అలంబిస్తుందని , ప్రజలకు రైతులకు ఇటువంటి చట్టాల వలన తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. వారి ఆస్తులు పై హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆరోపించారు. రాబోవు తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం రాగానే ఇటువంటి చట్టాలను వెంటనే రద్దు చేస్తామని న్యాయవాదులకు, ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రిలే నిరాహార దీక్షలో న్యాయవాదులు అనగాని శ్రీనివాసమూర్తి, పి నాగాంజనేయులు ,వి వి ఎస్ ఆర్ ప్రసాద్ ,జమీర్ భాష, కే. ప్రసాదు దీక్షలో కూర్చున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య,జనసేన సమన్వయకర్త మతి భాస్కరరావు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసిన వెంకట గోపాలరావు, న్యాయవాదులు ,న్యాయవాద గుమస్తాలు,టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్విస్‌లో మూలకణ దానంపై అవగాహనా



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వెంగముక్కపాలెం క్విస్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్) నందు ధాత్రి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మూల కణ దానంపై అవగాహన కల్పించి మూల కణ సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు క్విస్ విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా.ఎన్.గాయత్రీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ధాత్రి స్వచ్ఛంద సంస్థ నుండి వెల్లంకి రాజ్ కిరణ్, సూర్య పాల్గొని విద్యార్థులకు మూల కణ దానంపై అవగాహనా కల్పించారు. కాన్సర్ వ్యాధితో బాధ పడే వారికీ వారి మూల కణాలు మ్యాచ్ వారి నుండి మూల కణాలు సేకరించి వ్యాధిని నివారించే ఉద్దేశంతో ఈ సంస్థ స్థాపించబడినది అని పేర్కొన్నారు. క్విస్ విద్యాసంస్థల నుండి విద్యార్థుల మూల కణాలు ఎక్కువ మ్యాచ్ అయినట్లు తెలిపారు. అత్యధిక మంది విద్యార్థులు క్విస్ కళాశాల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొనటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు లాలాజలం నుండి మూల కణాలు సేకరించారు. వారి పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో క్విస్ సెట్ ప్రిన్సిపాల్ హనుమంతావు పాల్గొనగా ఎన్.ఎస్.ఎస్ డైరెక్టర్ నవనీత్ కృష్ణ, ఎన్.ఎస్.ఎస్ సమన్వయ కర్తలు పార్థ శర్మ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే దేశ ప్రజల సంక్షేమం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: దేశ ప్రజల సంక్షేమం మేలు కోసమే ఆనాడు కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందని ఆనాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు యార్లగడ్డ గోపి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆయన కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ 138 వసంతాలు పూర్తి చేసుకుని 139వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభినందనలు తెలియ జేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని సమానత్వాన్ని దేశం నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నదని భారత రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి యువతను నిర్వీర్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగం పేదరికం ఎక్కువ అయిందని దీనివలన ఇతర రాష్ట్రాలకు నిరుద్యోగులు వెళ్ళిపోతున్నార న్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి 2024 లో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడం కోసం అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సీఎం జగన్‌కు ఉత్తరాలు రాసిన అంగన్వాడీలు

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కందులాపురం సెంటర్లో అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్త పిలుపు సమ్మెలో భాగంగా పోస్టు కార్డు ఉద్యమం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు సిఎం జగన్మోహన్ రెడ్డికి పోస్ట్ కార్డులు పంపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఉత్తరాల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ షేక్ అన్వర్ బాషా, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎంపీడీఓ ఎల్.చెంచమ్మ, పిడి రమాదేవి క్రీడాకారులను గురువారం పరిచయం చేసుకుని క్రీడా కార్యక్రమాలను కొనసాగించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ క్రీడలు మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని,ఆరోగ్యకరంగా ఉంటామని, మండలంలో అన్ని సచివాలయాల్లో క్రీడలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల విద్యాశాఖాధికారి ఎం.వి.వి ప్రసాద్ రావు, పిడి ఓగుబోయిన శ్రీనివాసరావు క్రీడాకారులతో క్రికెట్ మ్యాచ్‌ని ప్రారంభించారు. ఎంఈఓ మాట్లా డుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో తమ ప్రతిభని చాటుకోవాలని ఆయన కోరారు.

## నూతన సంవత్సర శుభకాంక్షలు చెప్పొద్దు

**: ఆర్టిసి ఎన్యమ్యు యే రాష్ట్ర కమిటీ నిర్ణయము.**



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉద్యోగుల సమస్యల పరిష్కరం కానందున జనవరి ఒకటో తేదినాడు ఏ కమిటీ లు ఆర్టిసి అదికారులకు శుభకాంక్షలు తెలపాకుడదని యన్‌ఎమ్యు యే రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.కావున జిల్లా లోని యే కమిటీ లు కుడా జిల్లా లోని యే అధికారికి ప్రత్యేకంగ కలిసి ఎవరికీ నూతన సవత్సరం శుభకాంక్షలు చెప్పకుండా నిరసన తెలియజేయాలి అని రాష్ట్ర కమిటీ నిర్ణయము తీసుకుంది అని బాపట్ల జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.పూర్ణచంద్ర రావు జిల్లా లోని అన్నీ కమిటీ లకు తెలియపరిచారు.

## పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్ : భారతదేశంలో పేద ప్రజలకు ఆపన్న హస్తం అందించి వారి హృదయాలలో చూడు చేసుకున్న చోటు చేసుకున్న స్వర్గీయ ఇందిరమ్మ కొనసాగించిన జాతీయ కాంగ్రెస్ పార్టీతోనే దేశం అభివృద్ధి సాధిస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం మేలు కోసమే ఆనాడు కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందని ఆనాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ వారి సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు.బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నదని భారత రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి యువతను నిర్వర్యం చేస్తుదన్నారు.రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగం పేదరికం ఎక్కువ అయిందని దీనివలన ఇతర రాష్ట్రాలకు నిరుద్యోగులు వెళ్ళిపోతున్నారన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని నిరుద్యోగులకు ఉద్యోగ కల్ప న జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి 2024 లో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడం కోసం అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వేమురు నియోజకవర్గ నాయకులు బూరగ సుబ్బారావు,మండల పార్టీ కన్వీనర్ నిజాంపట్నం ఏడుకొండలు,తాడిపర్తి ప్రసాద్,బేతాళ వీరయ్య తదిత రులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం సంక్షేమపాలనకు నిదర్శనం: ఎమ్మెల్యే బుర్రా



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి ప్రజాసంక్షేమ పాలనకు నిదర్శనంగా నిలిచినట్లు కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన యాదవ్ అన్నారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఉప్పలపాడు పంచాయితీ కొండబోయినపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే బుర్రాకు పూలస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే,ప్రజాప్రతినిధులు నాయకులు ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత గ్రామంలోని ప్రతికుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వాటివలన వచ్చిన ఆదాయవనరులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం అవినీతికి తావులేకుండా దళారీ వ్యవస్థ లేకుండా పారదర్శక పాలన అందిస్తూ దేశంలో ఏరాష్ట్రప్రభుత్వం అమలు చేయనివిధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కులమతవర్గ పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్దిచేకూరే విధంగా అమలు చేస్తున్నట్లు అదేవిధంగా ప్రజల మధ్య పాలన అందుబాటులో ఉండాలని గాంధీజీ గ్రామస్వరాజ్య స్థాపనకు గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడానికి గ్రామ వాలంటీర్లను నియమించినట్లు రాష్ట్ర అభివృద్ది ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీకి ప్రజలు అం డగా నిలబడి సహకరించి రానున్న ఎన్ని కల్లో భారీమెజారిటీ సాధించే విధంగా ఆశీర్వదించాలని అన్నారు. ఈకార్యక్ర మంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూధన యాదవ్, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, భైరవకోన ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దరమణారెడ్డి, సర్పంచులు యం. ప్రవీణ్ కుమార్, యం.భానుతేజ్, మండల వైసీపీ అధ్యక్షుడు బి.వెంకట య్య, జిల్లాకార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నల్లమడుగుల యంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, వైసీపీ యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, ఎయంసి డైరెక్టర్ కె.రమణారెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి జయరెడ్డి, చోడా సుధాకరరెడ్డి, ఇండ్ల బాలయ్య, షేక్ బుడే సాహెబ్, సంగిశెట్టి వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు జనసైనికులు కృషి చేయాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అరాచక, ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని గద్దె దింపి జనసేన,తెలు గుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వ స్థాపన కోసం జన సైనికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కృషి చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ పిలుపుని చ్చారు.గురువారం వేమూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆరాచక పాలన సాగుతుందని,జగన్ పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో పయనిస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జనసేన నేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దించాలన్న ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీతో కలిసి పనిచేసేందుకు సిద్ధమయ్యారన్నారు.పార్టీ అధినేత నిర్ణయాన్ని గౌరవిస్తూ జనసైనికులందరూ తమ వ్యక్తిగత భావన మార్చుకుని ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలన్నారు.వైసిపి ప్రభుత్వం మరో పర్యాయం కొనసాగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా పోతుందన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూ రుకుపోయిందని,ఈ నేపథ్యంలో నే పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు గుర్తు చేశారు.పార్టీ అధినేత నిర్ణయాన్ని గౌరవిస్తూ తెలుగు దేశం పార్టీతో కలిసి పనిచేసేందుకు జనసైనికులు చొరవ చూపాలని అనురాధ తెలిపారు. అదేవిధంగా దాసరి రాము నేతృత్వంలో త్వరలో జరగనున్న కాపు, బలిజ రాజకీయ చైతన్య సదస్సుకు కాపు సోదరులు తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు.

# మమ్మల్ని తొక్కేస్తున్నారు మహాప్రభో...



కంభం, మేజర్‌న్యూస్: సీఐటీయూ కంభం మండల కన్వీనర్ షేక్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో కందులాపురం సెంటర్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం నుండి లేబర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఉన్న అధికారికి భవన నిర్మాణ కార్మికులు వినతిపత్రం అందజేయడం జరిగింది. కంభంలోని కార్మిక శాఖ సంఘానికి ప్రస్తుత ప్రభుత్వం అంత ఇంత అనేది ఏమీ లేకుండా పూర్తిస్థాయిలో మమ్మల్ని తొక్కేస్తున్నారు. మా కార్మిక శాఖకు ఉన్న డబ్బులు ఎక్కడికి పోతున్నాయి. పట్టించుకునే నాధుడే లేడు మహాప్రభో గతంలో కార్మిక శాఖ అంటే చేతివృత్తుల వారు, రోజు పనివారు, అనేక సంస్థలలో కూలికి పోయే వారు, కార్మిక శాఖ కింద గుర్తింపు కార్డు తీసుకున్న ఎడల ప్రమాదవశాస్తూ మరణించినట్లయితే 2 లక్షల నుండి 5 లక్షల వరకు కార్మిక శాఖ నుండి సదరు బాధితునికి బీమా వచ్చేవి. అదేవిధంగా ఒక ఆడ కూతురు ప్రసవించినట్లయితే ఆమెకు 20 వేల వరకు నగదు వచ్చేవి. మహిళా కార్మికురాలు వివాహం చేసుకున్న, కార్మికుని కుమార్తె వివాహం చేసిన రూ.20వేలు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా కానుక వచ్చేవి ఇలాంటివి మరెన్నో కార్మిక సంఘం ద్వారా ప్రతి కార్మికులకు లబ్ధి చేకూరేవి ఇప్పుడున్న ప్రభుత్వంలో ఇటువంటివి ఏమీ లేకుండా కార్మిక శాఖకు ఉన్నటువంటి డబ్బు మొత్తాన్ని వేరే శాఖకు తరలించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మిక శాఖ కింద ఉన్నటువంటి కార్మికులకు గతంలో ఉన్న పథకాలు అందే విధంగా కొనసాగాలని తక్షణమే ఈ విషయంపై ఉన్నత అధికారి స్పందించి కార్మిక శాఖ కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ షేక్ అన్వర్ బాషా, సిఐటియు నాయకులు వెంకట్, కంభం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శులు బల్లారపు రోశయ్య, షేక్ ఖాజావలి, కొత్తూరు, మహబూబ్ బాషా, సంజీవయ్య, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# 13వ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మహాసభలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రం నందు 13వ ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య చేతులు మీదుగా రైతుసంఘం జండా ఎగురవేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మహా సభలో ప్రజానాట్యమండలి వారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. రైతుల ఆత్మహత్యలు 3.50 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. వీరిలో కౌలు రైతులు ఎక్కువ మంది వుండటం గమనార్హం అన్నారు. స్వామినాథన్ కమీషన్ దేశం మొత్తం పర్యటించి రైతు ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం గిట్టుబాటు దర లేకపోవడమే అన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకోకుండ వుండాలి అంటే పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి, పెట్టుబడి సహాయం అందించాలి అన్నారు. మోడీ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తేనే స్వామినాథన్ కమిషన్ నివేదిక అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగంలో నిరంతరం పని చేస్తున్న రైతులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకూ 10 వేల రూపాయలు పెన్షన్ అందించాలి. ప్రతి గ్రామంలో రైతు సంఘం వుండేలా చేర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులకు సూచించారు. మహిళా రైతుల ఎక్కువగా వ్యవసాయ రంగంలో పాటు పడుతున్నారు వారిని కూడా రైతు సంఘాలలో మమేకం చేయాలి అన్నారు.ఈ చట్టంపై నిర్లక్ష్యం వహిస్తే బారి మూల్యం చెల్లించాల్సి వస్తుంది అన్నారు. అనంతరం రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ట్ కోసం యర్రగొండపాలెం నుండి దోర్నాల వరకు పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. పట్టుదలతో పని చేస్తే తప్పక విజయం సాధిస్తాం అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ కోసం మనం మొదలు పెట్టిన పాదయాత్రను ఆదర్శంగా తీసుకొని మరికొందరు పాదయాత్రను చేశారని గుర్తు చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ కోసం కేటాయించిన నిధులు కొంచెమే అయితే దానిలో కర్చు చేసింది చాలా కొంచెమే అన్నారు. బయట మార్కెట్లో 5500 ధర వుండగా అటవీ ప్రాంతంలో వున్న జామాయిలు సుబాబుల్ 3450 రూపాయలకు టెండర్ల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. తిరుపతిలో అత్యధికంగా అవినీతి జరిగిందని ఆరోపించారు. అనేక దుర్మార్గ చర్యలు ఈ ప్రభుత్వంలో జరుగుతున్నాయని వాటిని అరికట్టే విధంగా మనం దృష్టి సారించాలని సూచించారు. రైతుల అనేక సమస్యలు పరిష్కరించిన ఘనత ఆంధ్రప్రదేశ్ రైతు సంఘనికి వుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జములయ్య, జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్, కార్యదర్శి హనుమా రెడ్డి, వీరారెడ్డి, యాసిన్, జిల్లా కార్యదర్శి యంఎల్ నారాయణ, బాణాల రామయ్య, కొండయ్య, లక్ష్మి, రవణమ్మ, గురునాధం, తిరుమలయ్యా, మాచర్ల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసూర్య విద్యార్థిని దీక్షితకి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేషనల్ కన్స్యూమర్ డే సందర్భంగా జిల్లాలోని ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఈ-కామర్స్, డిజిటల్ వర్తకం శకంలో వినియోగదారు రక్షణ అన్న అంశంపై ఒంగోలులోని డిఆర్ఆర్ఎం



హైస్కూల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక అన్నవరప్పాడు రెండో లైన్లోని శ్రీ సూర్య విద్యానికేతన్ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎస్.దీక్షిత వ్యాసరచనలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి తెలిపారు. నగరంలోని ప్రకాశం భవనంలోని స్పందన కార్యక్రమములో ఎస్.దీక్షితకు జాయింట్ కలెక్టర్ ప్రథమ బహుమతిగా 2500 రూపాయల నగదు బహుమతిని మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపాల్ బిఎస్ఆర్ శాస్త్రి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బహుమతి పొందిన దీక్షితకు అభినందనలు తెలిపారు.

## వడ్డెర సంఘం ఉద్యోగుల సంక్షేమ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వడ్డెర ఉద్యోగుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో 2024వ సంవత్సర క్యాలెండర్ ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్



కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రకాశం జిల్లా వడ్డెర ఉద్యోగుల గురించి ఆయన చర్చించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారులు చల్లా శ్రీనివాస్, అధ్యక్షులు కుంచాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి డా. రవికుమార్, కోశాధికారి దేరంగుల నరసింహమూర్తి, అసోసియేట్ అధ్యక్షులు చల్లా శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేశ్వర్లు, చల్లా రవి, రాంబాబు, గోపి, శేషు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన బిఆర్‌కే స్కూల్ విద్యార్థి

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఈ నెల 17తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కొత్తపేట బిఆర్‌కే హైస్కూల్ విద్యార్థి గరికిన అనిల్




కుమార్ హై జంప్‌లో మొదటి స్థానం సాధించి, జాతీయ స్థాయిలో గుజరాత్‌లో ఫిబ్రవరి 14 జరిగే పోటీకి ఎంపికైనట్లు ఆ హైస్కూల్ కార్స్పొండెంట్, ప్రిన్సిపాల్ బి.రాధాకృష్ణా రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థి ప్రస్తుతం మా స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడని తెలుపుతూ అనిల్ కుమార్ మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని అభిలాషిస్తూ ఉపాధ్యాయ బృందంతో విద్యార్థికి అభినందనలు తెలిపారు.





## తెలుగు యువత ఆధ్వర్యంలో ట్రై సైకిళ్లు, దుప్పట్లు పంపిణీ

అద్దంకి, మేజర్ న్యూస్: తెదేపా పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో ఐదవ వార్డ్ రాజీవ్ కాలనీలో ట్రైసైకిళ్ళు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం గురువారం రాత్రి జరిగింది. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సారథ్యంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ఐదవ వార్డ్ ఇంచార్జ్ వడ్డవల్లి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీ చర్చి దగ్గర ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇరువురికి ట్రై సైకిళ్లు, వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మోహన్, తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్చార్జులు కుందారపు రామారావు, కాకాని అశోక్, రమణ పొన్నలూరు కిరణ్ కుమార్ వెంకట్రావు గుడిపాటి అంజయ్య బాచిన సుబ్బారావు, సంఘ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుట్టిన అంగన్వాడీలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు గురువారం పోస్ట్ కార్డులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తమ సమస్యలు తెలియజేస్తూ ఉత్తరాలు రాశారు. మండల కేంద్రమైన మద్దిపాడులో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది. సీఎం జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడి పట్ల అనుసరిస్తున్న విధానాలపై వారు విచారణ వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని వారు కోరుతున్నారు. సమ్మెలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, అంగన్వాడీలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## 133 కోడి కత్తులు లభ్యం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా జరుగు పందాలు, పేకాటలాంటివి అరికట్టేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించిన మేరకు గురువారం వేటపాలెం ఎస్ఐ జి.సురేష్ తన బృందంతో జరుపు దర్యాప్తులో ఒక ఇంట్లో సుమారు 133 కోడి కత్తులు దొరికాయని సదరు కత్తులు సీజ్



చేయడం జరిగిందని దీనిపై దర్యాప్తు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు సూచన ప్రయంగా హెచ్చరిస్తూ జూదం ఆడడం చట్టరీత్యా నేరంగా పరిగణలోకి వస్తుందని జూదం ఆడినా, అందుకు ప్రోత్సహించినవారికి కూడా కఠిన చర్యలు తప్పవని అన్నారు.





## యువత క్రీడా రంగంలో రాణించాలి - ఎంపీడీవో సుకుమార్

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: యువత క్రీడారంగంలో రాణించాలని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన వెలిగండ్ల జడ్పీ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మహిళా క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల యువతీ యువకుల కోసం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంపీడీవో సుకుమార్ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు,

## కొనసాగుతున్న అంగన్వాడి సమ్మె

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడి సమ్మె 17వ రోజుకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా చేర్చిందని వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్ట్ యూనియన్ నాయకురాలు సోము వెంకట శ్రీలక్ష్మి అన్నారు. గురువారం వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయం నందు మోకాళ్ళ మీద నిల్చొని అన్నమో రామచంద్ర మాకు న్యాయం చేయండి అని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారని వారు



దుయ్యబట్టారు. అనంతరం ముఖ్యమంత్రికి స్వయంగా సమస్యల మీద మా డిమాండ్స్ పరిష్కరించండి అని రాతపూర్వకంగా లెటర్ రాసి పోస్ట్ బాక్స్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మ, సరస్వతి, ఈశ్వరమ్మ, ప్రమీల, రెడ్డెం తిరుపతమ్మ, సలోమి, దేవమ్మ, కుమారి, మల్లేశ్వరి, హుస్సేనమ్మ, సామ్రాజ్యం, వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## డిజే మినరల్స్ వాటర్ బాటిల్ లోగోను ఆవిష్కరించిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : డీజే మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వాటర్ బాటిల్ లోగోను మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ ఆవిష్కరించారు. గురువారం ఒంగోలులోని ఆయన నివాసంలో డీజే చేతుల మీదగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ ముత్తన నాగరాజు, ప్రొడక్ట్ పిఆర్వో పులి వెంకట అభి సాయి కృష్ణ, ప్రొడక్ట్ డిజైనర్ ఎస్. కాశీ నంద, సైట్ ఇన్చార్జ్ రవిబాబు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేనతోనే ప్రజల్లో మార్పు

### 73వ రోజు 12వ డివిజన్‌లో జనచైతన్య యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్ కటకంశెట్టి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 73వ రోజు ఒంగోలులోని 12వ డివిజన్‌లో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ 12వ డివిజన్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, అకారణంగా పెన్షన్లు తొలగించడం వంటివి, ఉపాధి దొరకటం లేదని మా దృష్టికి వచ్చాయని తెలిపారు. వీటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుని పోయి వారికి న్యాయం జరిగేలాగా చూస్తామని జనసేన నాయకులు స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, జనసేన నాయకులు సుధాకర్ పసుపులేటి, మహేష్ జగతపి, కొట్ర సాయి విజయ్, అవినాష్ పర్చూరి, హేవియిష్, పాండి, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు వాగ్దానాలతో అధికారం చేపట్టిన ఘనుడు జగన్‌రెడ్డి

**సమస్యల వలయంలో అంగన్వాడీ కేంద్రాలు**

**అంగన్వాడీల సమ్మెకు టీడీపీ-జనసేన మద్దతు**





రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు అబద్ధపు వాగ్దానాలను చెప్పి అధికారం చేపట్టి వాటి నెర వేర్చటంలో పూర్తిగా విఫలమైన ఘనుడు జగన్ రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. గురువారం తాలూకా సెంటర్లో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో 17 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు టీడీపీ జనసేన పార్టీ నాయకులు శిబిరం వద్దకు చేరుకుని అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు అంగన్వాడీలకు సామాజిక, ఆర్థిక భరోసా కల్పించారని అంగన్వాడీ కేంద్రాలు వైసీపీ పాలనలో సమస్యల వలయంలో చిక్కుకున్నాయని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అంగన్వాడీలు రోజు ఏదో ఒక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించి,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించకుండ 17రోజులుగా అణచివేతలు, వేధింపులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. తాము అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే రూ.1000 అదనంగా వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అంగన్వాడీల వేతనాలను రూ.4500 నుండి 2018 జులై నాటికి రూ.10,500 పెంచారని చెప్పారు. అంగన్వాడీ కుటుంబాలకు రూ. 5లక్షల చంద్రన్న భీమా అందించి వారి కుటుంబాలలో ఆర్థిక భరోసా కల్పించిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వంలోని అరాచక శక్తులు అంగన్వాడీల, హత్యకు, ఆత్మహత్యలకు కారణం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ వైసీపీ నాయకులు తమ ఇంట్లో వివాహానికి అంగన్వాడీల వద్ద డబ్బులు వసూలు చెయ్యటం సిగ్గుచేటన్నారు. టీడీపీ జనసేన అధినేతలు ఉమ్మడిగా అందరికి న్యాయం చేయాలనే సంకల్పంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీలకు అండగా ఉండి తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ముమ్మనేని వెంకటసుబ్బయ్య, జనసేన నియోజకవర్గ నాయకులు మత్తి భాస్కరరావు, ఏఐటీయూసీ నాయకులు నాగాం జనేయులు, బాలాజీ సీఐటీయూ నాయకులు మణిలాల్ అంగన్వాడీలు జనసేన టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిఇఓపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**ఒంగోలు డిఎస్పీకి ఎస్సీ, బీసీ సంఘాల నేతల ఫిర్యాదు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీలో ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు నష్టం కలిగించేలా తప్పుడు రోస్టర్ పాయింట్లతో పోస్టుల్ని భర్తీకి అనుమతి మంజూరు చేసిన డిఈఓ ఉమ్మడిశెట్టి సుబ్బారావుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎస్సీ, బిసి సంఘాల నేతలు ఒంగోలు డిఎస్పి నారాయణస్వామి రెడ్డి, టూ టౌన్ సిఐ జగదీష్ లకు ఫిర్యాదు చేశారు. మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ, దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకుడు చప్పిడి వెంగళరావు, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాటిబండ్లపూడి జయరాం తదితరులు గురువారం ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బిసిల రిజర్వేషన్ హక్కులు భంగం కలిగించిన డీఈఓ ఉమ్మడిశెట్టి సుబ్బారావు, ఏడి ఉదయభాస్కర్, బి సెక్షన్ సూపరింటెంట్ కిరణ్ కుమార్, సి సెక్షన్ సూపరింటెంట్ శ్రీనివాసులు, గుమస్తాలు శ్రీకాంత్‌రెడ్డి, జాజం వెంకటేశ్వర్లు, సంజయ్ నాగరాజులపై ఫిర్యాదు ఇచ్చారు. ఆ సమయంలో అక్కడే ఉన్న డిఎస్పి నారాయణ స్వామి రెడ్డి, సిఐ జగదీష్‌లతో సుజన్, వెంగళరావు, జయరాంలు మాట్లాడారు. ఈ రెండు పాఠశాలల్లో భర్తీ చేసిన 14 పోస్టులు రిటైర్మెంట్ ద్వారా ఏర్పడిన ఖాళీలని, ఈ పోస్టుల్లో రిటైర్ అయిన వారు ఏ రోస్టర్ పాయింట్లలో నియమించబడ్డారో, ఆ తరువాత రోస్టర్ పాయింట్ల ద్వారా ఈ 14 పోస్టులు భర్తీ చేయాల్సి ఉందన్నారు. 14 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారని, ఇందులో ఒక్క ఎస్సీ కూడా సెలెక్ట్ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన డిఎస్పి నారాయణస్వామి రెడ్డి, ఒంగోలు టూ టౌన్ సిఐ జగదీష్ను ఫిర్యాదులో ప్రస్తావించిన అంశాలను విచారించి, కేసు నమోదు చేయాలని ఆదేశించారు.



# జగన్ కరుణించండి....

**అంగన్‌వాడీలు పోస్ట్ కార్డులతో నిరసన - 17వ రోజుకు చేరిన అంగన్‌వాడీల ఉద్యమం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర వ్యాప్తంగా 17వరోజు నిర్వహిస్తున్న నిర్వాధిక భాగంగా నిరవధిక సమ్మెలో భాగంగా సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి పోస్ట్ కార్డుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రకాశం భవనం వద్ద వద్ద ఒంగోలు ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిర్వర్తిక సమ్మె భాగంగా వైయస్ జగన్మోహన్‌రెడ్డికి పోస్ట్‌కార్డు మా సమస్యలు మొరమంచు కుంటున్నామని సీఎం గారికి పోస్టు చేయడం జరిగింది పోస్ట్ కార్డు వేయడం జరిగింది. 17వ రోజు నిరవధిక సమ్మె ధర్నాకి కెవి సుబ్బమ్మ జిల్లా నాయకులు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ కనీసం వేతనాలు పెంచకుండా ఈరోజు రాష్ట్ర పరిపాలన జరుగుతుందంటే కనీసం వేతనాలు పెంచాలని అడుగుతుంటే అంగన్వాడీ వర్కర్స్ మహిళలను చూడకుండా చులకన భావంతోటి నోటికి ఏది వస్తే అది మాట్లాడే పద్ధతిలో ఈరోజు ఎవరిస్తున్నారు. ఎమ్మెల్యేలు దీన్ని తీవ్రంగా ఖండిస్తూ అంగన్వాడి వర్కర్స్ చేసే పోరాటం ఊరికినే పోదు, వాళ్ల సమస్యలు పరిష్కారం ఎంతకు వాళ్ళు డిమాండ్ పరిష్కారం సిఐటియు, కౌలు రైతు సంఘం ప్రజలు సంఘీభావం కూడా ఉంటుందని చెప్పేసి పూర్తి మద్దతు తెలియజేశారు. జిల్లా కలెక్టరేట్ మీదుగా హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్దకు ర్యాలీగా వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి మా న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని సీఎం కార్యాలయానికి ఉత్తరాలు పంపడం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర్ కార్యదర్శి తంగిరాల మహేష్, యూనియన్ జిల్లా నాయకులు పి.కల్పన, హేమీమా, ప్రశాంతి, శ్రీదేవి సంధ్యారాణి, సిహెచ్ జ్యోతి, పద్మ, నిర్మల, శేషమ్మ మౌలాలి పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం కోడి కత్తి శీను కేసును రద్దు చేయాలి: నీలం

### 30న విజయవాడలో జరుగు సదస్సు కరపత్రాలు విడుదల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్‌ను కోడి కత్తితో పొడిచిన జనపల్లి శ్రీనివాస్ రావు కేసును జగన్ ప్రభుత్వం రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీ విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరుగు సదస్సు కరపత్రాలను దళిత నేత నీలం నాగేంద్రరావు ఆవిష్కరించారు గురువారం స్థానిక సమితి కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్ర రావు మాట్లాడుతూ 2018 వ సంవత్సరం అక్టోబర్ నెల 25న విశాఖపట్నం ఎయిర్పోర్ట్‌లో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌పై శ్రీనివాస్ అనే ఎస్సీ యువకుడు కోడి కత్తితో దాడి చేసాడని కేసు నమోదయిందన్నారు. ఐదున్నర సంవత్సరం కావస్తున్న ఈ కేసులో కోడి కత్తి శ్రీను కు బెయిల్ రాకుండా ముఖ్యమంత్రి జగన్ అనేక విధాలుగా కుట్రలు చేస్తున్నా డన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్ ఎమ్మార్పీఎస్, రాపూరు పోలీస్ స్టేషన్‌పై దాడి లాంటి 19 కేసులను తన అధికారంతో రద్దు చేయించారు 20వ కేసుగా దళితుల మేన మామ క్రైస్తవుల ఆరాధ్య దైవమైన జగన్ దళితుడైన కోడి కత్తి శీను కేసు కూడా రద్దు చెయ్యాలని నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగే సదస్సు కరపత్రాలు విడుదల చేస్తూ దళిత నాయకులు హాజరు కావాలని దళిత నేత నీలం నాగేంద్ర రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దార అంజయ్య, తానికొండ ఆనంద్, కాకుమాను రవి, యానాది సంఘ నాయకులు మేకల ఆదినారాయణ దళిత కూలి సంఘం యోగయ్య ఉన్నారు.



## నేడు పెద్దారవీడులో 'ప్రత్యేక స్పందన' తాత్కాలికంగా రద్దు : జిల్లా కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 29వ తేదీ శుక్రవారం పెద్దారవీడులో నిర్వహించాల్సిన మండల స్థాయి ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మండలంలో స్పందన కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహిస్తామో త్వరలోనే తెలియజేస్తామని ఆయన చెప్పారు.

# పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్






నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో మండలంలో కోట్లు వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన నిజాంపట్నం నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని గురువారంఅనగాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఐదు సంవత్సరం నుండి రాష్ట్రంలో రాజధాని లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన చెప్పారు తెలుగుదేశం పార్టీ స్థాపించిన దగ్గర నుండి పేదవానికి పెట్టిన ఘనత స్వర్గీయులు నందమూరి తారక రామారావు దేనని ఆయన సిద్ధాంతాలతోనే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీని నడిపిస్తున్నారు. అందరం సమిష్టిగా పనిచేసి ఈ సైకో పాలను తరిమికొట్టేలా కృషి చేద్దామని ఆయన తెలిపారు అంతకుముందు అముదాలపల్లిలో తెలుగుదేశం నాయకుడు మరక ముసలయ్య నివాసానికి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సందర్శించారు. ముందుగా మరక ముసలయ్యను పార్టీ లోకిఆహ్వానించి పార్టీ కండువను కప్పారు. ముసలయ్య చేరికతో గ్రామంలో 100 మంది పైగా వైసిపి కార్యకర్తలు టిడిపిలోకి చేరి ఎమ్మెల్యే చేతుల మీదుగా పార్టీ కండవాలను కప్పుకున్నారు. ఈ సందర్భంగా ముసలయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మేమంతా సమిష్టిగా పనిచేసి ముఖ్యమం త్రిగా చంద్రబాబు నాయుడు రేపల్లె ఎమ్మెల్యేగా అనగాని సత్యప్రసాద్ ని గెలిపించుకుందామని ఆయన చెప్పారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశంలో అనగాని మాట్లాడుతూ మండలంలోని సీనియర్ జూనియర్ లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా పనిచేయాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులకు దుస్సాల్వాలతో అనగాని సత్కరించారు. అనంతరం నిజాంపట్నంలోని 5%శీ% మంది వైసీపీ కార్యకర్తలు పార్టీ నాయకుడు బొమ్మిడిరామకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరి అనగా నీ చేతుల మీదగా పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ కు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త మతి భాస్కరరావు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, పంతాన్ని మురళీధర్ రావు, బొమ్మిడి రామకృష్ణ, తాత ఏడుకొండలు, కేశన రామకృష్ణ, పూర్ణచంద్రరావు, మరక ముసలయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డులను అందజేసిన వైద్యాధికారి శ్రీనివాసరావు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం నందు ఐటిడిఏ మరియు కరేడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎస్టిలకు కొత్తగా ఆధార్ కార్డులు, ఆధార్ కార్డు అప్డేట్ ఆధార్ కార్డు బ్యా ంకు లింకులు, నూతన స్టేట్ బ్యాంక్ అకౌంట్లు చేయిం డం జరిగింది.12 బ్యాంక్ అకౌంట్లు, 13 మందికి నూతన ఆధార్ కార్డులు చేసి కరేడు వైద్యాధికారి డాక్టర్ కే.శ్రీనివా సరావు గురువారం అందజేశారు. కార్యక్రమంలో సుధా కర్, జాన్, లక్ష్మీనారాయణ,ఆరోగ్య సిబ్బందిపాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం లేకుంటే శారీరక ఆరోగ్యం కష్టమే.. తెలుసుకోండి



మీరు మీ పనుల ఒత్తిడి కారణంగా ఇతరులపై అసహనానికి గురవడం లేదా ఇతరులపై కోపం చూపించడం చేస్తున్నారా? ఒత్తిడి కారణంగా మానసిక సమతుల్యత దెబ్బ తింటుంది. అసహనం కాస్త పెరిగి పెరిగి మానసిక రుగ్మతగా మారుతుంది. ఫలితంగా శారీరక ఆరోగ్యం దెబ్బ తింటుంది. మీపై మీరే ఆత్మవిశ్వాసం కోల్పోవడం మానసిక సమస్యలకు కారణం అవుతుంది.నగరాలు విస్తరిస్తుండడం, ఆధునిక వసతులు అందుబాటులోకి వస్తుండడం, చాలామంది సొంతూళ్లు, నగరాలను వీడి కొత్త నగరాలకు మారుతుండడం వంటివన్నీ ప్రజల మానసిక స్థితిపై ప్రభావం చూపుతాయని, ఈ క్రమంలో ఎదురయ్యే అనేక ఇబ్బందులు కుంగుబాటుకు దారితీయొచ్చని చెబుతున్నారు.దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అల్లీడ్ సైన్సెస్(ఐహెచ్‌బీఏఎస్) డైరెక్టర్ దీనిపై కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు.కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భారత్‌లో పాశ్చ్యాత్తీకరణ శరవేగంగా జరుగుతుం డడంతో కొత్త సాంకేతికతల ఆవిర్భావం కూడా ఒత్తిళ్లకు కారణం కావొచ్చని చెప్తున్నారు. అందుకే సరైన అభివృద్ధి కావాలా? సరైన మానసిక ఆరోగ్యం కావాలా అన్న ప్రశ్న ఉదయిస్తుందని ఆయన పేర్కొన్నారు. మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే శారీరక ఆరోగ్యం సాధ్యమవుతుందని అంటున్నారు.మానసికంగానూ ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఇప్పుడు చాలా మంది వైద్యులు నొక్కి చెబుతున్నారు. మానసిక ఆరోగ్యం సరిగా లేకుంటే శారీరక ఆరోగ్యం కూడా దెబ్బ తింటుంది. ఫలితంగా ఏ పని చెయ్యలేని స్థితికి మనిషి చేరు కుంటాడు. అందుకే మానసిక ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ దృష్టి సారించాలి.నిత్యం ఒకే రకమైన, ప్రశాంతత లేని పని కారణంగా మొదటగా ఆ ప్రభావం తన మెదడు నుండి శరీరంలో ఉన్న ఇతర అవయవాల మీద పడే ప్రభావం ఎక్కువ వుంటుంది. ఎప్పుడు అయితే మానసికంగా మనిషి మెరుగ్గా ఉంటాడో, అప్పుడే శారీరకంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడాలంటే ధ్యానం చెయ్యాల్సిన అవసరం ఉంది. ప్రతీ రోజూ మెడిటేషన్ తో మానసిక సమస్యల నుండి దూరంగా ఉండొచ్చు.

# ఎన్.ఆర్.జి.ఎస్ లో రూ 60 లక్షలు దుర్వినియోగంపై తూతూ మంత్రంగా విచారణ

## స్వామి భక్తి ప్రదర్శించిన విచారణాధికారి




భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు గత మూడు సంవత్స రాల్లో వెల్లటూరు ఛానల్ మరియు భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ అద్దేపల్లి డ్రైన్ మూడు కాలువలలో ఉపాధి కూలీలతో పనులు చేసినట్లుచూపి రూ 60లక్షలు అవినీతి జరిగిన మాట వాస్తవమేమోనని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విచారణాధికారి కూలీలను గ్రూపుగా సమావేశ మంది రానికి పిలిపించి విచారణకు పిలిపించి వారికి కావలసిన విధంగా చెప్పించుకు న్నారని సాయిబాబా ఆరోపించారు. అవినీతిని కప్పిపుచ్చే విధంగా కూలీల వద్ద స్టేట్మెంట్ వ్రా యించుకుని సంత కాలు తీసుకుని విచారణ పూర్తి చేయ డమే కాకుండా,అవినీతి జరిగిం దన్న మాట అవాస్తవమని సదరు 13 పనుల లో నిధులు ఏటువంటి దుర్విని యోగం జరగలేదని నివేదికలు తయా రు. చేయించి,ఆ నివే దికలను జిల్లా కలెక్టర్ కుఇవ్వనున్నట్లు విచారణ అధి కారి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రిపోర్టును బహిర్గతం చేయడం సమం జసమా అని సాయి బాబా ప్రశ్నించారు. అధికార పార్టీ పెద్దల ఆదేశాలతో విచా రణను తూతూ మంత్రం గా జరిపి అవినీతి జరగలేదని జిల్లా ఉన్నతాధికా రులకు చెప్పడానికి విచారణ అధికారి శ్రద్ధ శక్తులు ఏమిటో ఇట్టే అర్థమవు న్నాయన్నారు.దీన్ని బట్టి మీకు కూడా వాటా అందులో ఉందేమోనని అను మానం కల్గుతుం దన్నారు.ఈ అవి నీతి విషయమై విచారణ అధికారి వ్యవహ రించిన తీరు పట్ల త్వరలో కలెక్టర్ వారిని కలసి వాస్తవాలను వివరిం చి,నిజాన్ని నిగ్గ తేల్చగల అధికారి ఆధ్వర్యంలో విచా రణ జరిపించి రూ 60 లక్షల ప్రజాధ నాన్ని దుర్విని యోగంపై చర్యలు తీసుకో వాలని ప్రజాధనం తిరిగి రాబట్ట వలసిందిగా జిల్లా కలెక్టర్ వారిని కోరుతామ న్నారు.మరియు విజిలె న్స్ అధికారుల ను రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కమి షనర్ వార్లను కూడా కలిసి ఈ విష యమై పునర్వి చారణ కోరతా మని పేర్కొ న్నారు.ఈ సమావేశంలో క్రమ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వ రావు, యర్రంశెట్టి కరుణ శ్రీనివాస రావు, బట్టు మల్లికార్జునరావు, యడ్ల జయశీల రావు, కనపర్తి సుందర రావు,కంభం సుధీర్, ఆదిన బసవపు న్నయ్య, గొట్టిముక్కల లీలిన్, జం గం శాంసన్, కటకం కుమార స్వామి, షం షుద్దీన్, వడ్లమూడి నాగేశ్వర రావు, సుబ్బు, అలే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలి

అద్దంకి, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ కు లేఖ రాసిన ఎమ్మెల్యే గొట్టిపాటి అద్దంకి నియోజకవర్గ వ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని, మురుగునీరు పారుదలకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు నిలిచి దోమలు వృద్ధి చెంది ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ స్వరాలతో బాధపడుతున్నారని, సంబంధించిన మందులు సరిపడా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో లేక మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి వ్యయ ప్రయాసలోర్చి ప్రాణాలు దక్కించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేసి గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించి విష జ్వరాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని అన్నారు. ముఖ్యంగా మరలా కరోనా జెఎన్1 వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఆర్ టి పి సి ఆర్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన శాంపిల్స్ అన్నింటినీ జినోమ్ సీక్వెన్సీగ్ టెస్టులకు పంపవలసిందిగా, ప్రజలు మాస్కులు ధరించే విధంగా వారికి అవగాహన కల్పించేలా విస్తృతంగా అధికారులు అవగాహన క్యాంపులు నిర్వహించవలసినదిగా ఆదేశించాలని లేఖ ద్వారా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కలెక్టర్ ను కోరారు.

# బోగస్ ఓట్ల తొలగింపులో వైసిపి

పర్చూరు, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో చేర్చబడ్డ బోగస్ ఓట్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తొలగించడం జరిగిందని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన ఆమంచి కృష్ణమోహన్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లను ఏరివేశామని అన్నారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి నియోజకవర్గంలో విచ్చలవిడిగా బోగస్ ఓట్లు చేర్చబడ్డాయని 2014లో 19707 ఓట్లు, 2019లో 20వేల ఓట్లు చేర్చి దురహంకారంగా అధికారం చేపట్టారని అన్నారు. సర్వేలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో ఫాం-7 ద్వారా 10468 ఓట్లు తొలగించి, నూతనంగా 9వేల ఓట్లు చేర్చడం జరిగిందని అన్నారు. బోగస్ ఓట్ల తొలగింపుకు కృషి చేసిన బీఎల్‌వోలకు మరియు వైసీపీ నాయకులకు ఆమంచి కృష్ణమోహన్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీ మెంబర్లు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.



# సీఎం వీడియో కాన్ఫరెన్సులో కరణం బలరాం కృష్ణమూర్తి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వీడియా కాన్ఫరెన్సులో శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణ మూర్తి పాల్గొన్నారు. బాపట్లలోని కలెక్టర్ కార్యాలయలో గురువారం నిర్వహించిన సీఎం వీడియో కాన్ఫరెన్సులో జిల్లా అధికారులతో కలిసి శాసన సభ్యుడు కరణం బలరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి వైయస్సార్ ఆసరా, వైయస్సార్ పింఛన్, చేయూత అనే పథకాల ప్రోగ్రస్‌పై ఆయా జిల్లాల అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరణం బలరాంతో పాటు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలున్నారు.



# పులి కృష్ణమూర్తి దశదిన కర్మకు కరణం బలరాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి పులి కృష్ణమూర్తి దశదిన కర్మకు హాజరయ్యారు. వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామంలో నివాసముంటున్న పులి కృష్ణమూర్తి ఇటీవల మరణించగా ఆయన దశదిన కర్మ గురువారం నిర్వహించగా కరణం బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం బలరాం పులి కృష్ణమూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళి అర్పించారు. అనంతరం పులి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను కరణం బలరాం పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీని వాసరావు, మల్లెల లలిత రాజశేఖర్, బొడ్డు సుబ్బారావు, పులి వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్ తదితర వైసీపీ నాయకులు, కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు తదితరులున్నారు.



# కొనసాగుతున్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తే పిలుపునిచ్చిన నిరవధిక సమ్మె గిద్దలూరు మున్సిపాలిటీలో మూడవరోజు కొనసాగింది. చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగయ్య, ఎం.మౌలాలి మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన హామీని అమలు చేయాలని మున్సిపల్ కార్మికులు అనేక పోరాటాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయని యెడల విధులేని పరిస్థితిల్లో సమ్మె చేయాల్సి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి ఎన్నికలకు కోరుకునేటివి న్యాయమైన కోరికలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు టి.ఆవులయ్య మాట్లాడుతూ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని కోవిడ్ వరదలు తదితర సందర్భాలలో తీసుకున్న అదనపు సిబ్బందిని అందరినీ ఆప్కాస్‌లో చేర్చాలని వారికి కూడా కనీస వేతనం అమలు చేయాలని రిటైర్డ్ అయిన చనిపోయిన వారి



కుటుంబంలో ఒకరికి ఉపాధి చూపించాలని 60 సంవత్సరాలు నిండిన వర్కర్‌కి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గిద్దలూరు ఏరియా కన్వీనర్ రామకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాపయ్య, డి.వెంకటయ్య, పి.రవి, చంటయ్య, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో పుస్తకం ఓ విలువైన ఆస్తి

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు బహూకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో గత ఏడేళ్లుగా ఎన్నో ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయ పుస్తకాలను అందిస్తున్న ప్రకాశం జిల్లా గ్లోబల్ ఎన్నారై ఫోరం సంస్థ గురువారం అద్దంకి మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు 40,000 విలువచేసే ఐదు వందల పుస్తకాలను బహుకరించారు. బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ కన్వీనర్ ప్రముఖ వైద్యులు కొర్రపాటి సుధాకర్ రావు, ప్రముఖ సాహిత్య వేత్తలు గాడేపల్లి దివాకర్ దత్తు, అనిల్ కుమార్ సూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని చదువుకోవాలని అందుకు వివిధ రకాల పుస్తకాలను చదవాలన్నారు. పుస్తకం చదివే అలవాటు మనిషిని ఉన్నత స్థానాల్లో నిలబెడుతుందని అన్నారు. ఎందరో మహనీయులు రాసిన పుస్తకాలు మనిషిని సక్రమమైన మార్గంలో నడిపేందుకు ఉపకరిస్తాయని పలు ఉదాహరణలతో ఉపాధ్యాయులు చందలూరీ నారాయణరావు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలతో ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమింపచేయాలి

**- యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్**

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా గత 17 రోజులుగా అంగన్వాడీల సమ్మె జరుగుతున్న దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీలను చర్చలు జరిపి వారి న్యాయమైన, అమోదయోగ్యమైన కోర్కెలను తీర్చాలని యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కాపురం సబ్ కలెక్టర్ ఆఫీసు ఎదురుగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా మూవ్మెంట్ ఫర్ పీస్, జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరెత్తకుండా ఉండటంతో గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందక ఇబ్బందులు గురౌతున్నారని, అలాగే చిన్న పిల్లలు విద్యాభ్యాసంకు దూరంగా ఉంటున్నారని, ప్రభుత్వంలోకి రాక ముందు ఒకమాట ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత మరోమాట, మాట ఇచ్చి మడమ తిప్పిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికి సాధ్యమన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి అంగన్వాడీలకు గ్రాడ్యుటీ మరియు ప్రమోషన్స్ ఇవ్వాలని, వారికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, ప్రభుత్వం వెంటనే వారితో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం, జిల్లా సహాయ కార్యదర్శి పి.మహబూబ్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు షేక్ అమీర్, షేక్ ఉమర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు బహుకరణ

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ తరపున వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బీవీ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలను బహుకరించారు. విద్యార్థులు ఈ పుస్తకాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. పరిమళ ఫౌండేషన్ తరపున ప్రభుత్వ పాఠశాలలకు తమ పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం చక్రాయపాలెం సర్పంచ్ గోగులమూడి నగేష్ ఆర్థిక సహకారంతో గత ఏడాది పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన గూగులముడి శ్రీ లక్ష్మి తిరుమల, రావూరి స్మైలీ, జమ్మలమడక మౌనికలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అణములమూరు సర్పంచ్ జంపు హరిబాబు, జ్యోతి రోశయ్య, సింగరకొండ పాలెం కార్యదర్శి మస్తాన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 3వ రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 3వ రోజు మునిసిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా ధర్నా చేస్తూ మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ధర్నాకి మద్దతుగా సీఐటీయు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి.వీరాంజనేయులు, బి.ఓబులేసు, రైతు సంఘం మండల కార్యదర్శి కె.చిన్నపరెడ్డి, కేవీపీఎస్ మండల కార్యదర్శి టి.రామారావు పాల్గొని మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు)నాయకులు ఇట్టా నాగయ్య, యోహాను, పద్మ, ఏడుకొండలు, కోటేశ్వరరావు, చెన్నమ్మ, నరసయ్య, కళ్యాణి, కోటేశ్వరి, సురేఖ, గోవిందు, దాసు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు అములు చేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం కూడా మున్సిపల్ కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కె ధనలక్ష్మి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఆదాయంతో సంబంధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందజేయాలని అన్నారు. మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారిని పర్మినెంట్ చేయాలని, కనీస అవసరాలు అయిన పనిముట్లు, రక్షణ పరికరాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ బాబురావు, ఐవీ ప్రసాద్, వై సింగయ్య, ఎస్ రాజు, ఎం శంకర్, మరియమ్మ, కోటేశ్వరమ్మ, బడుగు కుమారి, విజయమ్మ, ఆంజనేయులు, సుబ్బారావు, సుబ్బమ్మ ఎ పుష్పరాజు, మణిబాబు తదితర సీఐటీయూ నాయకులున్నారు.



## మొక్కలు వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తాయి

బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీజీఎన్ఎఫ్, ఎఫర్ట్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో 60 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణానికి చెట్లు ఎంతో దోహద పడతాయని అన్నారు. ఆక్సిజన్‌ని సరఫరా చేస్తూ వాతావరణ కాలుష్యాన్ని అరికడుతూ ఓజోన్ పొర రక్షణ, వర్షాలతోపాటు చల్లని వాతావరణాన్నీ అందిస్తాయన్నారు. అంతేకాక వైద్యపరంగా మందులను, వన మూలికలను అందిస్తాయని అనేకరకాల ఉపయోగాలు చెట్లవలన భవిష్యత్ తరాలకోసం, అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్క మనిషి తన జీవితంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రథమ కర్తవ్యంగా భావించి సమాజం పట్ల మన బాధ్యతను అందరికీ తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, గరిమిడి శ్రీనివాసరావు, మాదాల సాంబశివరావు, మండల నాయకులు మల్లినేడి గోవిందరావు, ధూళిపాళ్ల వీరాంజనేయులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, బాల బాలికలు పాల్గొన్నారు.



## 8 మంది టిడిపి కార్యకర్తలకు ఘననివాళి

కందుకూరు, మేజర్‌న్యూస్: గత ఏడాది డిసెంబరు 28వ తేదీన నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 8 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ దుర్ఘటన జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ కార్యకర్తలను గుర్తు చేసుకుంటూ కందుకూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ,మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం పలువురు నాయ కులు హాజరై వారికి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, సీనియర్ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను , షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ, బద్దిపూడి శిఖామణి, మచ్చా మనోహర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



## 16వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

### - సమ్మెకు మద్దతు పలికిన రైతు సంఘం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 16వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గిద్దలూరు ఏరియా కమిటీ కన్వీనర్ వి.రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలపై గత 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా బెదిరింపు ద్వారం తోటి వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. ప్రతి కార్మికుడికి ఉద్యోగికి పెన్షన్ అనేది హక్కు అని అన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని చట్టమని ఆ చట్టాన్ని అమలు చేయకుండా కాలయాపన చేయడం ప్రభుత్వాలకు తగదని అన్నారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ఆంధ్రప్రదేశ్ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. అనంతరం అంగన్వాడీ వర్కర్లు ఆయాలు 16 రోజుల నుంచి చేస్తున్న సమ్మెను సీఎం జగన్ మోహన్ రెడ్డికి తెలిసే విధంగా పోస్ట్ కార్డులు రాయడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి.స్వర్ణ, ఏ.మున్నా, వరలక్ష్మి, రవణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 139వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్కాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు షేక్ సైదా సూచన మేరకు గురువారం మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి కేకును కత్తిరించి కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు పీ.రెహనా భాను, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నాగూర్‌లు మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28వ తేదీన ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారి దాస్య శృంకలాల నుండి భారతదేశానికి విముక్తి కలిగించడంలో కాంగ్రెస్ పార్టీ మహోన్నత ఉద్యమాన్ని నడిపిందని ఎంతోమంది అమరులయ్యారని ఆనాటి నెహ్రూ, ఇందిరా గాంధీ హయాం నుండి నేటి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీ దేశంలో అనేక సంస్కరణలు చేపట్టి రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పాటుపడిందని దేశ సమైక్యత సమగ్రతను కాపాడటానికి ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీలు బలిదానాలు చేశారని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్నారని రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ నూరుల్లా ఖాన్, షేక్ పెద్ద నాగూర్, పి.అజ్మతుల్లా ఖాన్, పి.ఖురేషి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అన్నా ప్రకటనతో రసవత్తరంగా మారిన గిద్దలూరు రాజకీయం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో జరుగు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర రాజకీయ సమీకరణాలు చాలా వేగవంతంగా మారుతున్నాయి. నిన్నటి రోజున గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ శాసనసభ్యులు అన్నా రాంబాబు ప్రెస్ మీట్ పెట్టి తాను రాజకీయాల నుండి పూర్తిగా తప్పుకుంటున్నట్టు, 2024లో తాను పోటీ చేయడం లేదంటూ, వైఎస్ఆర్ పార్టీ జిల్లా పెద్దలు తనకు సహకరించడం లేదంటూ, ఒక సామాజిక వర్గం తనను టార్గెట్ చేసిందంటూ పార్టీ పైన, పార్టీ పెద్దల పైన అసహనం ప్రదర్శించడం జరిగినది. ఈ స్టేట్మెంట్తో గిద్దలూరు నియోజకవర్గ రాజకీయం రసవత్తరంగా మారింది. ఇప్పటివరకు అన్నా రాంబాబుని నమ్ముకున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కార్యకర్తలు, సెకండ్ క్యాడర్ నాయకులు చాలా ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికే ఇంతటి గడ్డు పరిస్థితి ఉంటే నాయకులకు, కార్యకర్తలకు ఇంక ఎంతటి విపత్కర పరిస్థితులు దాపురిస్తాయో అని తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. అటువంటి బిసి, ఎస్సి, ఎస్టీ మైనారిటీ నాయకులకు కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఆవిర్భవింపబడిన భారత చైతన్య యువజన పార్ట అధి నాయకులు బోడె రామచంద్ర యాదవ్ భరోసానిస్తూ పార్టీలోనికి ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నారు. ఎవరైతే అగ్రకుల పార్టీలలో ఇనుమడలేక, వారితో వేగలేక, రాజకీయంగా వారి భవిష్యత్తును రాజకీయ సమాధి చేసుకుంటున్నారో వారందరికీ రాజకీయ భవిష్యత్తును ఇచ్చేందుకు భారత చైతన్య యువజన పార్టీ సిద్ధంగా ఉంది అని ప్రకాశం జిల్లా సమన్వయ సారథి కమ్మనేతుల విజయరామరాజు తెలియచేశారు. అగ్రకుల పార్టీలను వీడి ఆ పార్టీలను తుంగలోకి తొక్కి బహుజన వాద పార్టీ అయినా బీసీవై పార్టీని అధికారంలోనికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా సమన్వయ సారథి కమ్మనేతుల విజయరామరాజు మాట్లాడుతూ అగ్రకుల పార్టీలు ఎప్పుడైనా బహుజన వాదులను నట్టేట ముంచుతాయని, ఎన్నికల సమయంలో వారిని వాడుకుని వదిలేస్తాయని, గెలిచిన తర్వాత వారి కులం వారికే నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టులు ఇస్తాయని, వారి కులం వారినే ఒక కోటరీగా ఏర్పాటు చేసుకుంటాయని, బహుజన నాయకులను, కార్యకర్తలను బానిసలుగా చూస్తారని ఎద్దేవా చేయడమైనది. ఇప్పటికైనా అగ్రకుల పార్టీలు అయినా వైసీపీ టిడిపి జనసేన పార్టీలను వీడి బీసీవై పార్టీలో చేరి పార్టీని సంస్థాగతంగా నిర్మించి వారి రాజకీయ భవిష్యత్తును ఆకాశ హర్మ్యాలుగా నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ ప్రకాశం జిల్లా సమన్వయ సారథి కమ్మనేతుల విజయరామరాజు, మీసాల గోపాల్, చేన్నబోయిన రామకృష్ణ, పెరగాని సుధాకర్, హరీష్, పందన బోయిన హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహకారంతో ఘనంగా భోజన వితరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం అయ్యప్పస్వామి పీఠం



నందు అదేవిధంగా వి.ఆర్.నగర్ అయ్యప్ప పీఠం నందు అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవాని మాలధారణ స్వాములకు ప్రజలకు దాతల సహకారంతో గురువారం గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం వివిధ హోమపూజలు నిర్వహించి అనంతరం వేదమంత్రాలు అయ్యప్ప స్వాముల శరణుఘోషతో అర్చకుల బృందం ఇరుముడులు కట్టారు. స్వామిమాలధారణ స్వాముల ఇరుముడి సందర్భంగా రెండు దేవస్థానంలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా స్వాములు, భక్తులు, స్థానికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శబరిమల బయలుదేరిన అయ్యప్పస్వాములు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళిశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో అయ్యప్పస్వామి పీఠం అదేవిధంగా వడియరాజుల నగర్ అయ్యప్పపీఠం నుండి అయ్యప్పస్వామి



మాలధారణ చేసిన దీక్షాపరులు గురువారం ఇరుముడులు కట్టుకుని శబరిమల బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉదయం మాలధారణ స్వాములు పూలమాలలు ధరించి కర్పూరహారతులతో పీఠంలవద్దకు రాగా అర్చకులు హోమపూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా ఆయా అయ్యప్పస్వామి పీఠంలవద్ద స్వాములతో కుటుంబసభ్యులతో బంధువులతో కోలాహలంగా సందడి నెలకొనగా సాయంత్రం రెండుబస్సుల్లో అయ్యప్పస్వామి మాలధారణ దీక్షాపరులు శబరిమల బయలుదేరి వెళ్లారు.

## బకాసుర సినిమా షూటింగ్ ప్రారంభంలో బుజ్జి, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తాన్వి ఆర్ట్ కల్పనా క్రియేషన్స్ బ్యానరుపై ఫైథలాజికల్ సినిమా బకాసుర షూటింగ్ ప్రారంభం గురువారం మండలంలోని బోయమడుగుల పంచాయితీ పరిధిలోని అటవీప్రాంతం దేవకీమర్రి గ్రామంలో పూజలు చేసి ప్రారంభించారు. నిర్మాతలుగా తమ్మిశెట్టి లక్ష్మి, పిన్నంరాజు కల్పన, స్రవంతి రవికిరణ్ అధ్వర్యంలో మల్లికార్జున దర్శకత్వంలో శివన్, పల్లకి హీరో హీరోయిన్లుగా నిర్మిస్తున్న బకాసుర సినిమా షూటింగ్ ప్రారంభంలో వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్), బోయమడుగుల యంపిటిసి బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్ బోట్లా చిరంజీవి, పలువురు నాయకులు పాల్గొని ముందుగా పూజలు చేసి



సినిమా షూటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ వాతావరణం అటవీ ప్రాంతంకు సంభందించి బకాసుర సినిమా నిర్మించడం అభినందనీయమని సినిమా ప్రజల ఆదరాభిమానాలు పొంది హిట్ కావాలని ఆకాంక్షించారు.

## క్రీడల ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుదాం

### - ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడా ఆణిముత్యాలను దేశానికి అందించేందుకు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమమే ఆడుదాం ఆంధ్రా అని ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. చీమకుర్తి మండలంలోని బండ్లమూడి సచివాలయ పరిధిలో జరుగుతున క్రికెట్ పోటీలను ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, ఎంపిడిఓ రాఘవేంద్ర పరిశీలించారు. క్రీడా కారులల్లో ఉత్సాహాన్ని నింపేదంకు ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా క్రీడా పోటీలల్లో పాల్గొనేలా, దేశ, ప్రపంచ వేదికల్లో అవకాశం దక్కేలా క్రీడా పోటీలు



దోహదపడతాయన్నారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి దార్శనికతకు ఈ క్రీడా సంబరమే ఒక నిదర్శనమని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని రాణించాలన్నారు. క్రీడల ద్వారా మేథోసంపత్తి పెంపొందించేందుకు వీలు కలుగుతుందన్నారు. చీమలమర్రి క్రికెట్ టీం, తొర్రగుడిపాడు క్రి కెట్ టీం విజయం సాదించింది. మ్యాచ్ విన్నర్స్‌కి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, ఎంపిడిఓ రాఘవేంద్రలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, వైఎస్సార్‌పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిరప పొలాలను పరిశీలించిన ఉద్యాన అధికారి సంధ్య

పొదిలి,మేజర్‌న్యూస్: మండలంలోని కంబాలపాడు,ఓబులక్కపల్లి గ్రామాల్లో సాగు చేసిన మిరప పొలాలను గురువారం ఉద్యావనశాఖ అధికారి డి సంధ్య గురువారం పరిశీలించారు.మిర పంటలో సోకిన తెగుళ్ళపై రైతులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. ప్రస్థుతం మిరప పంటలో ఎక్కువగా బొబ్బర,కుచ్చు తెగులు వస్తున్నాయని చెప్పారు.మిరపలో తెగులు నివారణకు రైతులు సేంద్రియ మందులను ,ఎరువులను పిచికారి చేస్తున్నందున బొబ్బర తెగులు అధికంగా వస్తుందన్నారు.రైతులు బాస్వరం ఉండే ఎరువులు వేయ డం ఆపి నత్రజని, పొటాషియం ఉండే ఎరువులను తక్కువ మోతాదులో నాలుగు దఫాలుగా వేసుకోవాలని సూచించారు.



కుచ్చు తెగులు నివారణకు స్పైరోమేసిఫిన్ 1 మి.లీ లేదా డైఫెంథురియాన్ 1.25 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.అలాగే నీలి రంగు,పసుపు రంగు జిగురు అట్టలను ఎక్కువ సంఖ్యలో సాలు సాలుకి ఏర్పాటు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు తేజ,సుమన్,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో ఎపిటిఎఫ్ డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టతంలోని మండల విద్యాశాఖాదికారి కార్యాలయంలో బుధవారం ఎ.పి.టి.ఎఫ్.-2024 డైరీ, క్యాలెండరును చీమకుర్తి



యం.ఇ.ఓ.లు ఎస్.వెంకటేశ్వరరెడ్డి మరియు శివాజీ చేతుల మీదగా ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జె.యాకోబు, బి.యేసుదాసు, ఎం.శ్రీనివాసులు, ఎం.హనుమంతరావు, ప్రకాష్‌బాబు, ఆంజనేయులు, టి.రామిరెడ్డి, యం.శ్రీనివాసరావు, యం.గంగాధరరావు, పురుషోత్త మాచార్యులు, పి.నాగేశ్వరరావు, పి.రాజేష్ మరియు ఏ.హరిబాబు, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 30న చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఈ నెల 30వ తేది శనివారం ఉదయం 11 గంటలకు చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హాలులో చైర్మన్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. కావున సమావేశానికి వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షను సభ్యులు తప్పని సరిగా హాజరుకావలసినదిగా మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నేటి సమాజంలో విద్యార్థుల పాత్రపై అవగాహన కార్యక్రమం






పొదిలి,మేజర్‌న్యూస్:మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక విశ్వనాథపురంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు నేటి సమాజంలో విద్యార్థుల పాత్రపై ప్రముఖ మోటివేటర్ బండారు మల్లికార్జున అవగాహన కార్య క్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా చురుకుగా అఇగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చిన చిన్నారులకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.అనంతరం మోటివేటర్ మల్లికార్జునరావును మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు,పాఠశాల సిబ్బంది, పూలమాలలు వేసి,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మానవతా చైర్మన్ ముప్వల పార్ధసారధి,వైస్‌ఛైర్మన్ షేక్ నూర్జహాన్‌బేగం,అధ్యక్షుఉ ముప్వల పార్ధసారధి,సెక్రటరీ ఎంకట్రావ్, ఉపాధ్యక్షులు బండి అశోక్,డైరెక్టర్లు గునుపూడి చెంచు సుబ్బారావు,యక్కలి శేషగిరిరావు, జి శ్రీనివాసులు,మాకినేని రమణయ్య,కోశాధికారి సోమిశెట్టి చిరంజీవి, వరికూటి శిరీషా,బివి సుబ్బారెడ్డి,సభ్యులు షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి వాలంటీర్స్ అందుబాటులో ఉండాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామ గోపాలపురం, ఇమ్మడి చెరువు, పందువ నాగులవరం, గుడిపాటిపల్లి తదితర సచివాలయాలను ఎంపీడీవో తాతపూడి సుకు మార్ గురువారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా సచి వాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్స్ సచివాలయ సిబ్బందికి ఎప్పు డూ అందుబాటులో ఉం డాలని తెలిపారు. సచివాలయ పరిధిలోని పలు సమస్యలు చర్చించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ మెజార్టీతో ఎమ్మెల్యే మధుసూదన్‌ని గెలిపించాలి : వినోద్ కుమార్

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధు యాదవ్ మరల గెలిపించండి 2024లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన కనిగిరి కాటమరాజుని 2024లో 50 వేల మెజార్టీతో గెలిపించుకుంటే మన భవిష్యత్తు మారతాయని అదేవిధంగా ఎస్సీ ఎస్టీ ప్రతి ఒక్క నాయకుడికి న్యాయం జరిగింది. కాబట్టి ఆయన పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరు సైనికుల పనిచేసి 2024లో మనమందరం మంత్రిగా చూడాలని ప్రకాశం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ నెంబర్ గూడూరు వినోద్ కుమార్ ఒక ప్రకటన తెలియజేశారు. గత ఎన్నికల్లో 40,000 మెజార్టీ సాధించాలని ఈసారి 50000 మెజార్టీతో గెలిపించాలని ఉందని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి ప్రజాసేవకు అంకితమైన ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారని ఆయన అన్నారు.



## మంచి మిత్రుడిని కోల్పోయాం

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మునగ సత్యం మంచి మిత్రుడని, ఆయన మృతి బాధాకరమని మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. మునగ సత్యం అనారోగ్యం తో గురువారం మృతి చెందర. నివాళ్ళ అర్పించి వారి కుటుంబ సభ్యులు కు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఆయన మృత దేహాన్ని సి.పి.ఐ, సి.పి.యం, నాయకులు సందర్శించి నివాళ్ళ అర్పించారు.



## ఎ.పి.టి.ఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

దర్శి, మేజర్‌న్యూస్: మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను స్థానిక యం.ఆర్.సి.లో దర్శి మండల విద్యాశాఖాధికారులు కె.రఘురామయ్య, బి.రమాదేవి చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో ఎ.పి.టి.ఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధన రెడ్డి, దర్శి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.రంగస్వామి, యన్.కోటేశ్వర రావు, మండల శాఖ బాధ్యులు యం.వి.కృష్ణ, యం.వి.నరసింహం, వేమా రమణయ్య, జి.వేణు, అమరా శ్రీనివాసులు, తూము శ్రీనివాసరావు, బి.శ్రీనివాసులు, వై.రాజశేఖర్ రెడ్డి, బండారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లింగంగుంట్లలో ధీరుబాయ్ అంబానీ పుట్టినరోజు కిసాన్ సమ్మేళనం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్ వారి ఆధ్వర్యంలో ధీరూభాయ్ అంబానీ జన్మదినం సందర్భంగా కిసాన్ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్ వారి సహకారంతో గ్రామంలో చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు గంగులయ్య కుంట కట్ట




నిర్మాణం, కొత్తగా చెక్ డాం నిర్మించడం, త్రాగునీటి అవసరాలు తీర్చడం కోసం 200 మీటర్ల పైప్ లైన్ 5000 లీటర్ల ట్యాంక్ ఏర్పాటు చేయడం, పాడి రైతులకు తోడ్పాటు అందించడం భాగంగా పశుగ్రాస విత్తనాలు ఉచితంగా అందించడం, పశు వైద్య శిబిరం ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 250 మొక్కలను సచివాలయం, డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో నాటించడం, రిలయన్స్ పోషక వనంలో భాగంగా కూరగాయ విత్తనాలు ఉచితంగా అందించడం, డ్రిప్, స్ప్రింక్లర్లు ప్రభుత్వ సబ్సిడీ ఏ కాక 2700 రూపాయలు ప్రోత్సాహం అందించి 13 మంది రైతులకు డ్రిప్పులు ఇప్పించడం, మిరప, అలసంద రైతులకు పొలంబళ్లు నిర్వహించి సస్యరక్షణలో భాగంగా వేపకషాయం, ట్రైకోడెర్మా, జిగురట్టలు, లైట్ ట్రాప్స్ మొదలగునవి ఉచితంగా అందించడం జరిగినది. అందుకు కృతజ్ఞతగా గ్రామస్తులు ధీరుభాయి అంబానీ పుట్టినరోజు కిసాన్ సమ్మేళనం 23ను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగ రత్తాలు, సార్డ్ అధినేత సునీల్ కుమార్, రాజేశ్వరరావు, సచివాలయ సెక్రటరీ షరీఫ్, రాజు, గ్రామాభివృద్ధి వేదిక సభ్యులు తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మి రెడ్డి, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని రైతు సమ్మేళనంను జయప్రదం చేయడం జరిగింది.

## వైకాపా నాయకులు అంగన్వాడీలను తిట్టడం సరి కాదు

దర్శి, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్‌ల కోసం శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న తిడ్డం సరికాదని ఎల్.ఐ.సి యూనియన్ నాయకులు రామ కోటి రెడ్డి అన్నారు. ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్ వాడీ యూనియన్ దరిశి అధ్యక్షురాలు తిరపతమ్మ ధర్నా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా హజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఎల్‌ఐసి ఏజెంట్లు యూనియన్ రాష్ట్ర నాయకులు రాగిపిండి రామ్ కోటిరెడ్డి సమ్మె కు మద్దత్తు తెలిపి ప్రసం గించారు. వారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ అంగన్ వాడీలు శాంతి యుతంగా పోరాటం చేస్తుంటే వినుకొండ



వైసిపి ఎమెల్యే బూతులు తిట్టడం, విజయవాడలో సమ్మె శిభిరాన్ని ధ్వంసం చేసి, మహిళలను రక్తం వచ్చేలాగా బలవంతంగా అరెస్టు చేయడం ప్రభుత్వానికి మంచి పద్దతి కాదని, అంగన్ వాడీలు జగన్ ముఖ్యమంత్రి కావాలని ఓట్లు వేసి గెలిపించారని వారిని ఇలా హింసించడం, సమ్మె సమస్యలను, వేతనాలు పెంచక పోవడం అన్యాయం అని, దీనికి వైసిపి తగిన మూల్యం చెల్లించు కుంటుందని విమర్శించారు. వెంకటరమణ, శ్యామలా, ఉప్పు మోహన రావు, రంగారావు, అంజిబాబు పాల్గొన్నారు. దరిశి ప్రాజెక్టు నుంచి 335 సెంటర్లు నుంచి 17వ రోజు ముఖ్యమంత్రికి ఎస్‌యంయస్‌ను సమ్మె డిమాండ్స్ అయిన వేతనాలు పెంచాలని, గ్రాడ్యూటీ ఇవ్వాలని, రిటైర్ మెంట్‌కి 5లక్షలు ఇవ్వాలని పంపడం జరిగింది.

# ఈవిఎంలకు కట్టుదిట్ట భద్రత

## గోదాములను పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక మామిడిపాలెంలోని రెండవ ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ గురువారం సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఈ గోదాములో భద్రపరిచిన ఈ.వి.ఎంలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. గత అక్టోబర్లో ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సీ) నిర్వహించిన అనంతరం వీటిని భద్రపరిచిన తీరును ఆయన తాజాగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే వీటికి ర్యాండమైజేషన్ నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతికుమార్ (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ), రాజశేఖర్, గుర్రం సత్యం (బీ.జే.పీ), రసూల్ (కాంగ్రెస్), కాలేషా బేగ్ (టీ.డీ.పీ), పలువురు అధికారులు ఉన్నారు.

# నేను ఎవ్వరు అన్న ఆత్మ విచారణ చేసుకోవడం రమణ మహర్షి తత్త్వం

## ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేను ఎవరు అన్న ఆత్మ విచారణ చేసుకోవడం రమణ మహర్షి తత్వమని ప్రకాశంజిల్లా రచయితలు అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. స్థానిక కోర్టు సెంటర్‌లోని ఎస్.వి.ఎస్. కళ్యాణమండపంలో నిర్వహించిన భగవాన్ శ్రీ రమణ మహర్షి జయంతి వేడుకలలో ఆయన రమణ మహర్షి తత్వం పై ప్రసంగించారు. నేను అంటే శరీరమా లేక ఆత్మా అనే ఆధ్యాత్మిక అన్వేషణ అవసరమని, నేను అన్న అహంకారం తొలగి పోయినప్పుడే భగవత్ దర్శనం కలుగుతుందని రమణ మహర్షి చెప్పేవారిని అన్నారు. ముందుగా నగరంలోని భగవద్గీత మహిళా భక్త బృందాల ఆధ్వర్యంలో సామూహిక భగవద్గీత పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ, గోదాదేవి సహస్ర నామ పారాయణ చేశారు. రమణ మహర్షి జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భగవాన్ రమణ ఆధ్యాత్మిక కేంద్రం నిర్వాహకులు ఓ.శ్రీనివాసరావు, విజయలక్ష్మి కార్యక్రమాలను పర్యవేక్షించారు.







# ఆదరించండి....ఆశీర్వదించండి...

**టిడిపితోనే మన భవిష్యత్తుకు గ్యారెంటీ**

**44వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆదరించండి, ఆశీర్వదించండి, టిడిపితోనే మన భవిష్యత్తుకు గ్యారెంటీ అని మాజీ శాసన సభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ నగర ప్రజలకు సూచిస్తున్నారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని నగరంలోని 44వ డివిజన్ కర్నూల్ రోడ్డులో నిర్వహించారు. దామచర్ల జనార్ధన్ ఇంటింటికి పర్యటించారు. మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, డివిజన్ అధ్యక్షులు యాదల రాధా, కమ్మ వెంకటేశ్వర్లు, బండారు మదన్, గుజ్జల రవాణారెడ్డి, గోపిరెడ్డి రవాణారెడ్డి, పగిడి రాములు, జగన్నాధం రామారావు, సోమసాయి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ప్రభుత్వంలోనే మహిళల ఆర్థికాభివృద్ధి:వేగేశన నరేంద్రవర్మ



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట, భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నేడు బాపట్ల పట్టణం లోని వెంగళవిహార్, బాపట్ల మండలం స్టువర్ట్‌పురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశంపార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వివరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్వర్ణ యుగం రావాలంటే తెలుగుదేశంపార్టీతోనే సాధ్యం మన్నారు.మిమ్మల్ని నా తోబుట్టువుగా భావించి ఇలా పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సులు కోసం వచ్చాను నన్ను ఆశీర్వదించి ఆదరిస్తారని ఆశిస్తున్నాను.తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాలు అమలు చేశారు. రేపు తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతారు.సంక్షోభం లో కూరుకు పోయిన రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు పరిపాలనదక్షత, విజన్ నేడు చాలా అవసరం. మరలా ఆయన ముఖ్యమంత్రి అయితేనే మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుంది.ఈ వైసీపీ ప్రభుత్వంలో కరెంట్ చార్జీలు, చెత్త పన్ను వేయడంతో పాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు నింగిని తాకాయని ఓటు తోనే వారికి తగిన బుద్ధి చెప్పాలి.వచ్చే ఎన్నికల్లో ప్రజల సంపూర్ణ మద్దతుతో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయం. ఈ అరాచక వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన అన్న క్యాంటీన్ లను, సంక్షేమ పథకాలు అన్నింటినీ తిరిగి అందిస్తామని ప్రజలకు భరోసా ఇస్తున్నాం. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బాపట్ల పట్టణంను అన్నివిధాలా అభివృద్ధి చేసే బాధ్యత తనదని నరేంద్ర వర్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలి

**- జనవరి నుండి రూ 3 వేలు పెన్షన్‌ను అందించాలి**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి కలెక్టర్లకు ఆదేశం**






ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంక్షేమ పథకాల ప్రయోజనాలను పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు అందించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోను న్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో జనవరి, ఫిబ్రవరిలలో ప్రజలకు అందించనున్న పలు సంక్షేమ కార్యక్రమాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్‌తో పాటు జడ్పీ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు అంశాలపై ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారన్నారు. వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక క్రింద జనవరి 1 నుంచి పెంచిన రూ 250లతో కలిపి మొత్తం పెన్షన్ రూ.3000లను లబ్ధిదారులకు అందించను న్నట్లు తెలిపారు. వై.ఎస్.ఆర్. ఆసరా క్రింద నాల్గవ విడత ఆర్థిక సహాయాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇవ్వను న్నట్లు కలెక్టర్ చెప్పారు. చేయూత పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు కూడా ప్రయోజనం చేకూర్చనున్నట్లు ఆయన అన్నారు. ఈపథకాల క్రింద ప్రయోజనాలను లబ్ధిదారులకు అందించడానికి స్థానిక ఎం.ఎల్.ఏ.లు, ఇతర ప్రజా ప్రతినిధుల సమక్షంలో మండల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారన్నారు. అర్హత ఉన్నా లబ్ధిపొందని వారిని గుర్తించి లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకో నున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. అదే విధంగా విజయవాడలో రూ.404కోట్లతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించు కుని సామాజిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలపై గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో ప్రత్యేక చర్చా కార్యక్రమాల ను నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారన్నారు. ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు, డి.ఆర్.డి.ఏ. పి.డి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.